VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704853

సంపుటి 26 సంచిక 221 | విజయవాడ 6—12—76 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

23 వేల పౌండ్లకు నెపోలియన్ యుద్ధ దుస్తుల అమ్మకం

మాంటెకార్లో, డిసెంబరు 5

వాటర్‌లూ యుద్ధంలో నెపోలియన్ ధరించిన యూనిఫారమును నిన్న డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్‌కు 23 వేల పౌండ్లకు అమ్మారు.

తాండూరు, ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీలు

1977–78లో ఏర్పాటు, శ్రీ బి. వి. రాజు చెప్పడి

న్యూఢిల్లీ, డిసెంబరు 5

ప్రణాళికా సంఘం ఆమోదం లభించిన అనంతరం 1977 - 78 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని తాండూరు, ఆదిలాబాద్ అలో సిమెంటు ఫ్యాక్టరీల నిర్మాణం చేపట్టడము జరుగుతుందని భారత సిమెంట్‌కార్పొరేషన్ అధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. వి. రాజు నేడిక్కడ తెలియచేశారు.

కార్పొరేషన్ విస్తరణ కార్యక్రమాన్ని ఆయన వివరిస్తూ పై విధంగా తెలిపారు. ఈ సంవత్సరాంతానికి కార్పొరేషన్ వార్షిక ఉత్పత్తి శక్తి 8 లక్షల టన్నుల నుండి 10 లక్షల టన్నులకు అయిందని, ప్రణాళికాంతానికి 22 లక్షల టన్నులకు చేరుకోగలదని చెప్పారు. ప్రస్తుతం కార్పొరేషన్ అయిదు ప్రాజెక్టులను నిర్మిస్తుందనిచెప్పారు ఆంధ్ర ప్రదేశ్‌లో ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీకి గత ఆగస్టులో పరిశ్రమల మంత్రి శ్రీ టి.ఎ. పాట్ కంటస్థాపన చేశారని, మధ్యప్రదేశ్‌లో ఒక ఫ్యాక్టరీకి ఈ నెలాఖరులో కంటస్థాపన జరుగుతుందన్నారు.

అప్పాయోని మిహిల్ కొండల ప్రాంతంలో కడోకాస్ వద్ద కార్పొరేషన్ నిర్మించిన ఫ్యాక్టరీలో అనుకున్నదాని కంటే ముందుగానే ప్రయోగిక ఉత్పత్తి ప్రారంభమైందని ఆయన తెలియ చేశారు.

ఈ సంవత్సరాంతానికి ఈ ఫ్యాక్టరీలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావలసి వుండగా అప్పోయలోనే ఉత్పత్తి ప్రారంభమైందని అన్నారు.

ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తిఅయ్యే సిమెంట్ మంచి నాణ్యత గలదని మార్కెట్‌లో మంచి గిరాకీ వుందని చెప్పారు.

ఈ ఫ్యాక్టరీలో నూని బావులకు వినియోగించే ప్రత్యేక సిమెంట్‌ను, సల్ఫేట్ రెజిస్టెంట్ సిమెంట్‌ను ఉత్పత్తి చేయాలని సంకల్పించామని. దీనివల్ల సంవత్సరానికి రు. 2 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని చెప్పారు. ప్రస్తుతం టన్నుకు రు. 1700 ల చొప్పున 10 వేల టన్నులను దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు.

శ్రీ భండారీ తిరుపతి రాక

తిరుపతి, డిసెంబరు 5

రాష్ట్ర గవర్నర్ శ్రీ అర్. డి. భండారీ కాళహస్తికి వెళుతూ నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు.

ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎం. చెన్నారెడ్డి కుటుంబ సమేతంగా హైదరాబాద్ నుండి మొన్న యిక్కడికి వచ్చారు.

సంక్షిప్తవార్తలు

జుంబ్లాట్ ఇంటివద్ద ప్రేలుళ్ళు

బీరుట్, డిసెంబరు 5

లెబనాన్ అధినాయకుడు కమాల్ జుంబ్లాట్ ఇండువిస్తి నిన్న జరిగిన రెండు పెద్ద ప్రేలుళ్ళలో ఇద్దరు మరణించారు, 8 మంది గాయపడ్డారు. ఆ సమయంలో జుంబ్లాట్ స్వగ్రామం ముఖగరాలో ఉన్నారు.

6 విమానాలు దగ్ధం

సిడ్నీ : ఆస్ట్రేలియా నౌకా స్థావరంలో నిన్న అగ్ని ప్రమాదం జరిగి 6 విమానాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. మూడు విమానాలు దెబ్బతిన్నాయి ఆ సమయంలో అక్కడ 12 జలాంతర్గాములు విధ్వంసక విమానాలున్నాయి.

అరాఫత్ పథకం

న్యూయార్క్ : "మేం విముక్తిచేసే ప్రాంతంలోనైనా లేక ఇజ్రాయిల్ ఉపసంహరించుకునే ప్రాంతంలోనైనా స్వతంత్ర ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధంగా వున్నాం" అని పాలస్తీనా విముక్తి సంస్థ అధ్యక్షుడు యాసర్ అరాఫత్ వీరుట్‌లోని తన కేంద్రం వద్ద ప్రైమ్ విలేకరికి చెప్పారు. లెబనాన్ యుద్ధంవల్ల చాలాకాలం వ్యధా అయినప్పటికి సైనిక కార్యకలాపాలలో విలువైన అనుభవం వచ్చిందన్నారు.

టిటో హామీ

బెల్‌గ్రేడ్ : పాలస్తీనా ప్రజలకు పూర్తి సహకారం అందిస్తానని యుగోస్లావియా అధ్యక్షుడు టిటో శుక్రవారం రాత్రి ఇక్కడి అరాఫత్‌కు హామీ ఇచ్చారు. ప్రధాని జెమాల్ బెజిడిక్‌సు కూడా అరాఫత్ కలుసుకున్నారు.

కార్టర్ ఎంపిక

ప్లెయిన్స్ : మంత్రి మండి కాబినెట్ మంత్రుల ఎంపికను అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ వచ్చే వారం ప్రకటించనున్నారు. 70 మంది అభ్యర్థుల జాబితా నుండి ఆయన ఎన్నుకుంటున్నారు.

మళ్ళీ ప్రతిష్ఠంభన

దమాస్కస్ : రోడీషియాకు స్వాతంత్ర్యం సాధించే ప్రధాన మంత్రి ఎన్నిక ఎలా జరగాలన్న విషయమై జెనీవా చర్చలు నిన్న మళ్ళీ ప్రతిష్ఠంభనలో పడ్డాయి. సోమవారం తిరిగి సమావేశంజరుగుతుంది కొద్ది రోజుల్లో జెనీవా వెళ్ళి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించగలనని ఎదాని స్మిత్ గురువారం రాజధాని సాలిస్బరీలో ప్రకటించారు.

కైరోకు టిటో

కైరో: పశ్చిమాసియా సంక్షోభంపై చర్చించడానికి యుగోస్లావియా అధ్యక్షుడు జోసెఫ్ టిటో త్వరలో కైరో రానున్నారు.

న్యూఢిల్లీలో శుక్రవారంనాడు ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య మహాసభలో ప్రసంగిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ

గుంటూరు జిల్లాలో 2.85 లక్షల ఎకరాల రాబీపంటకు నీరు

—మంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబరు 5

రైతులు రాబీ పంటలు సాగు చేసుకొనుటకు వీలుగా కృష్ణా పశ్చిమడెల్టా ప్రాంతంలో 6 లక్షల ఎకరాలకు నాగార్జున సాగర్ అయకట్టు క్రింద 49 వేల ఎకరాల వరి పంటకు, 52 వేల ఎకరాలు మెట్ట పంటలకు ప్రభుత్వం నీరు యిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు నిన్న సాయంత్రం గుంటూరులో జరిగిన అధికారుల, అనధికారుల సమావేశంలో తెలియ చేశారు.

రాబీ పంటలు పండించుటకు గుంటూరు జిల్లాలో ఈ సంవత్సరం అదనంగా 2.5 కోట్ల రూపాయలు రైతులకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలియచేశారు.

ఇందులో రు 2కోట్లుసహకారరంగం, 50 లక్షల రూపాయలు వ్యవసాయశాఖ సమకూర్చగలదని అవసరమైతే ఇంకాఅధనంగా కూడ యివ్వగలదని అన్నారు.

రైతులు చెల్లించవలసిన స్వల్పకాలిక రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చి 3 సంవత్సరాలలో తీర్చుకొనుటకు అవకాశం ప్రభుత్వం కలుగచేస్తుందని, ఈ సంవత్సరానికి రుణాల వసూళ్ళు తాయిదా వేయనున్నదని శాసనసభ్యుల సూచనలనుసరించి శ్రీ చొక్కారావు తెలియజేశారు.

సహకార బ్యాంకు రుణాలను సంపూర్ణ చేయు అర్హతను నిలుపుకొనుటకు గానుతపాను దెబ్బతగలని ప్రాంతాలలో పాత బకాయిలో 40 శాతం రుణాలు వసూలు చేయా

[మిగతా 5వ పేజీలో]

సింగ్రౌలి సూపర్‌థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఐ. డి. ఎ. సహాయం

వచ్చేవారంలో చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

రెండువేల మెగావాట్ల ఉత్పత్తిశక్తిగల సింగ్రౌలి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటిదశ నిర్మాణానికిగానూ 12 కోట్ల నుండి 14 కోట్ల డాలర్ల మేరకు ఐ. డి. ఎ. రుణాన్ని పొందడానికి పంపించి వచ్చే వారంలో వాషింగ్‌టన్‌లో చర్చలు ప్రారంభం కానున్నట్లు నేడిక్కడ తెలియ వచ్చింది.

సింగ్రౌలి బొగ్గుగనుల ప్రాంతంలో కేంద్ర రంగంలో నిర్మించబడే కేంద్రం ఉత్తర ప్రాంత విద్యుత్ అవసరాలను తీరుస్తుంది.

దీనికి 200 మెగావాట్ల చొప్పున విద్యుత్‌ను ఉత్పత్తి చేసే మూడు యూనిట్లు ఈ ప్రాజెక్టు ప్రథమ దశలో పుంటాయి. ప్రభుత్వ పెట్టుబడులోర్డు, ప్రపంచబ్యాంకు బృందం ఈ ప్రాజెక్టును ఆమోదించాయి.

ఈ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణానికి రు. 382 కోట్లు అవసరమవుతాయి. జాతీయ థర్మల్ విద్యుత్ కార్పొరేషన్ ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతుంది.

బోనస్ చట్టం సవరణకు విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబరు 5

ఉత్పాదక ప్రాతిపదికపై కాని లేక లాభాల ప్రాతిపదికపై కాని కార్మికులకు ఏ ఎడ్డరి వచ్చినా ఆ పద్ధతిపై బోనస్ పొందేందుకు వీలుగా బోనస్ చట్టాన్ని సవరించాలని ఐ ఎన్.టి.యు సి. తమిళనాడులాబ కోరింది.

లాభాలకు అనుగుణంగా కలిసి బోనస్‌ను నిర్ణయించాలని తమిళనాడులాబ కార్యవర్గం తీర్మానంలో సూచించింది.

ప్రస్తుత చట్టం మేరకు ఉత్పాదకత ప్రాతిపదికపై బోనస్ చెల్లింపులు మరీ అసాధ్యమైపోతున్నాయని తీర్మానంలో తెలిపారు.

గ్యాట్యూటీ చట్టానికి సంబంధించి కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణలను చట్ట బద్ధం చేయాలని కోరారు.

జాతీ పరిశ్రమలలోనూ, ఇంకా అనేక ఇతర లఘు పరిశ్రమల రంగంలోనూ భారీ ఎత్తున ప్రకటిస్తున్న లే ఆఫ్‌లను ప్రస్తుతం సరిగా ఏమీలేవని అన్ని మిల్లులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తీర్మానం విజ్ఞప్తి చేసింది

తాచులతో దోబూచులాడే నాగరాజు

బొంబాయి, డిసెంబర్ 5

ఒకటి అరా కాదు అక్షరాల నూట ఇరవై మూడు పడనాగులు అతన్ని కరిచాయి. కానీ చావకు, చెక్కు చెదరకు పైగా వాటికి వాలుపోని పెంపుతాడు.

అతనిపేరు నాగరాజు కాదు. విలియం హాస్ట్. మిచిగామ్(అమెరికా)లో పాముల క్షేత్రం ఉందనికి.

అంతర్జాతీయ మహాసభలో తనశక్తిని హాస్ట్ ప్రదర్శించుకున్నాడు. భారతదేశానికి చెందిన కోబ్రా జాతులముందు ఎలాటి అన్నా దినాలకి చేతులు చాచి దాని నోరునుండి విషం తీశాడు.

అది చెన్నపట్నం రాజధానిగా కాదు. పెద్దిరెడ్డి నాయుడు నాగేశ్వరరావు. పెద్దిరెడ్డి నాయుడు నాగేశ్వరరావు అవిశ్రాంత మహాసభ గల నెల ప్రారంభంలో అక్కడ జరిగింది. ప్రధానంగా అమెరికా, యూరప్ ఖండాల నుండీ జపాన్, అరబ్ దేశాల నుండీ 200 మంది నిపుణులు హాజరయారు.

బొంబాయిలోని పేరు మోసిన హాఫ్‌కైన్ ఇన్‌స్టిట్యూట్ సర్వజ్ఞాత్ర ఎపిడెమాలజీ అసిస్టెంటు డైరెక్టర్ డాక్టర్ సి. జె. దివోరస్ భారత ఏకైక ప్రతినిధిగా వెళ్ళారు.

ప్రపంచంలో ఏ పాముకంటే భారత్‌లోని జాతుపాము విషానికి ఎక్కువ విషధర లక్షణాలున్నాయని నిరూపించడానికి మియామిసర్వక్షేత్రం యజమానికి ప్రత్యేక ప్రదర్శన ఏర్పరిచాడని శ్రీ దివోరస్ చెప్పారు.

మహాసభకు వచ్చిన ప్రతినిధులంతా సజీవంగా ఉన్న పాములను పట్టుకొచ్చారు. వివిధ దేశాల పాములను పోల్చిచూసి అధ్యయనం చేయడం వీరి ఉద్దేశం.

పుణ్యకాలం గడిచాక

కారరాస్ మహాసభకు భారత ప్రతినిధి మాత్రం సర్పాలను తీసుకు వెళ్ళలేక పోయారు ఏజాతికి అక్కడ ప్రదర్శనలో తాచును మరోచోటినుండి తెచ్చానని దివారస్ అన్నారు.

ఢిల్లీలోని అధికారులను యీ విషయమై ఆయన అనుమతి కోరారు. 4 పాములిస్తే పట్టుకెళ్తానని చెప్పారు. కాని అధికార్ల నుండి అనుమతి అందేసరికి ఆ యన వెనిజులా వెళ్ళనే వెళ్ళారు. 4 పాములిస్తే తిరిగి తీసుకురావాలని అధికార్లు అనుమతి ఎత్తంలో షరతు ఉంది.

పాము విషాన్ని చికిత్సలోనూ వైద్యానికి వినియోగిస్తున్న విషయం పిడి తమే. కుక్రా విషం నుండి తయారు చేసిన "హుచికాభరణ" రసాన్ని కలరా నిరోధానికి వినియోగిస్తారు. బ్లడ్ ప్రెషర్ పడిపోయి ఇక ఏ పథంగానూ రక్షించ దానికి వీలు కానప్పుడు ఆ రోగికి "విష మాత్ర" నిస్తారు. మిగ్రేన్, ఆర్థ్రైటిస్‌ల నుండి వచ్చే నొప్పులు తొలగించడానికి ఇప్పటికీ కొబ్రా విషం వాడుతున్నారు.

బంగారాన్ని మించిన విషం

ఇటీవల పశ్చిమ జర్మనీలో కొద్దిపాటి భారతదేశవిషంఅమ్మగా గ్రాముపరు. 9000 వచ్చాయి. అంటే బంగారం విలువకంటే 250 రెట్లు ఎక్కువన్న మాటఅనిదివారస్ అన్నారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ విషానికి మంచి గిరాకీ ఉందనీ వెనిజులా సభలో భారత్ పాల్గొన్నందువల్ల మంచి లాభాలు రావచ్చునని దివారస్ అన్నారు.

పాముల్ని చంపవద్దు !

పాముల్లో 20 శాతం రకాలు మాత్రమే విషపూరితములు. కాని పాములుకనిపిస్తే విలక్షణ రహితంగా చంపే ధోరణి ఉంది. దీనివల్ల ఈ జాతి తుడిచిపెట్టుకు పోతుంది. ఆహారానికీ, మనిషి ఆరోగ్యానికీ ఎలుకలు కంటే పాములు తెచ్చే నష్టం చాల తక్కువ. పాములంటేగనక ఎలుకల జనాభాను సహజంగా నిరోధించే పాదనాలుగా వినియోగపడతాయన్నారు.

బొంబాయి లాంటి పెద్ద నగరంలో ఎలుకలు కలిచిరందువల్ల అస్వస్థతికి వచ్చే జాతి సంఖ్యలూ పెరిగేలుంది. కాని పాముకొరుకువల్ల అస్వస్థతికి వచ్చేవారు ఒకరిద్దరు మాత్రమే ఉంటారు.

9 లక్షల మందికి ఒక ఏడాదీ పొరుగునా నిరిపోయే ఆహారాన్ని బొంబాయిలో ఎలుకలే సంవత్సర కాలంగా నాశనం చేస్తున్నాయని అంచనా వేయబడింది.

పాములనూ వాటి రకాలనూ పెంచేందుకు భారత్‌లో కృషి జరగడంలేదని శ్రీ దివోరస్ విచారం వెలిబుచ్చారు.

కారరాస్ మహాసభ నిర్ణయించింది.

సర్వజ్ఞాత్రంలో ఎన్నెతమైన అవగాహనకు కేంద్రం ఇంజక్షన్‌లు తయారు చేసేందుకూ కారరాస్ మహాసభ నిర్ణయించింది.

సర్వజ్ఞాత్ర రంగంలో శ్రీ దివోరస్ కృషికి గుర్తింపుగా మహాసభ అనంతరం ముగ్గురు సభ్యుల అధ్యక్షవర్గం లోకి ఆయనను ఎన్నుకున్నారు. ఒక గౌరవ పలకం సమర్పించారు.

సహకార రంగ అభివృద్ధికి జాతీయ పథకం

కోయంబత్తూరు, డిసెంబరు 5

సహకార రంగానికి అత్యంత ప్రోత్సాహం, నాలుగురకాలద్వారా నూలు, జనుము, పీచు పట్టాల ముమ్మర అభివృద్ధికి త్వరలోనే జాతీయ పథకాన్ని రూపొందిస్తామని కేంద్ర పౌర సరఫరాలు, సహకార శాఖమంత్రి శ్రీ ఎ. పి. జాజ్జి నేడు ఇక్కడ పత్రికలవారితో అన్నారు.

దేశంలోని పనులద్వారాను, ప్రపంచ బ్యాంకు నుండి లభించనున్న సహాయం ద్వారాను ఈ పథకాన్ని జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ అమలు పెడుతుందని ఆయన అన్నారు.

దీనికి సంబంధించిన సహకార సంఘాల నిధులు, పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ ప్రతినిధులు రెండు రోజుల సమావేశం ఈ నెలాఖరులో జరుగుతుందని ఆయన అన్నారు.

భారత్, ఇటలీల మధ్య సహకార విస్తరణ

—రోమ్‌లో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 5

వాణిజ్య విస్తరణ, ఆర్థిక సహకారానికి సంబంధించిన ఎలు అంశాలపై ఇటలీ - భారత్‌ల మధ్య నిన్న రోమ్‌లో అంగీకారం కుదిరింది.

ఇటలీ భాగస్వామ్యంతో ఎగుమతి చేయడానికి వీలుగల ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటు, మూడవ దేశంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించిన అంశాలు కూడా యిందులో వున్నాయి.

భారత్—ఇటలీల సంయుక్త కమిటీ చర్చ అనంతరంఒకసంయుక్తప్రకటనవెలువడింది చర్చలు భారత వాణిజ్యమంత్రి ప్రొఫెసర్ డి. పి. చట్టోపాధ్యాయ, ఇటలీ విదేశాంగ మంత్రి డాక్టర్ రినాల్డో బిస్కోయిల్ మధ్య జరిగాయి.

ఇటలికి చౌస్గు, ఇనుము ఎగుమతి అంశం కూడా చర్చకు వచ్చింది. గోవాలో రెండు మిలియన్ల టన్నుల ఉక్కు ఖనిజపు బంతుల ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించి లోగడ జరిగిన చర్చలు తిరిగి జరిగాయి.

త్వరలో ద్వంద్వ పన్నుల విధానం రద్దు

రెండు దేశాలమధ్య ద్వంద్వ పన్నుల విధానం రద్దును త్వరలో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని ఆ ఒప్పందంలో పేర్కొనటం జరిగింది.

గనుల పరిస్థితిపై కార్మిక నాయకుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 4

గనులలో భద్రతా ప్రమాణాల పాటింపునూ, గనుల నిర్వహణలో అభివృద్ధిని చర్చించేందుకు త్వరలోనే కార్మిక సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటుచేయనున్నట్లు కార్మికశాఖ మంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి నేడు సంవత్సరంపుల కమిటీ సభ్యులకు తెలియజేశారు.

కమిటీ సభ్యులు ప్రమాదాలకు అలవాలమైన కొన్ని గనులను సందర్శించాలని ఆయన అన్నారు.

గనుల భద్రతకు సంబంధించి ఇటీవల ధన్‌బాద్ సమావేశంలో చేసిన నిర్ణయాలపై తీసుకున్న చర్యలను వివరించేందుకు మరో సమావేశం ఏర్పాటు చేస్తారని ఆయన అన్నారు.

ప్రమాదాల సంఖ్య పెరిగిపోతున్నదని సభ్యులు తెలిపారు. గనుల ప్రమాదాలపట్ల సభ్యులు వెల్లడించిన ఆందోళనలో పాలు ఎంచుకుంటున్నట్లు మంత్రి తెలియజేశారు.

ఉత్పత్తి గణనీయంగా పెరిగిందనీ ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిందనీ అయితే న్యూనత సంఖ్య మాత్రం దాదాపు అంతగానే వుందని మంత్రి వివరించారు.

నామ్‌బియాలో ఐరాస వైఫల్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

జింబాబ్వే-నామ్‌బియాల విముక్తికై చారిత్రక బాధ్యతలను నెరవేర్చడానికి వచ్చే ఏడాది ఐరాస కేంద్రీకరించాలని భారత్ కోరింది.

ఈ బాధ్యతలు నెరవేర్చడంలో విఫలమయితే అక్కడ ప్రజలు తమ విముక్తికై మిత్రుల సాయంలో అయినాలు చేపడతారని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ దిన్ సైహ్ జనరల్ అసెంబ్లీలో హెచ్చరించారు.

1965 లో చేసిన తప్పు సరిదిద్దుకోవడానికి బ్రిటన్ సిద్ధపడితే జింబాబ్వే విముక్తిలో అది కీలకపాత్ర వహించగలదు.

పరాయి దేశాల విముక్తికై 16 ఏళ్ళ క్రితం చేసిన తీర్మానం యింకా అమలు కాలేదు. దీనికి అధికార్ల మొండితనమే దీనికి కారణం.

ఐరాస లక్ష్యాల సాధనకు పోర్కం చేసుకోవడంలో ఐరాస విఫలమయింది. జనరల్ అసెంబ్లీలో బాలా చెత్తవసంగాలు, పరీక్షకు వక్రీకరణలు పరిపాటి అయిపోయాయి. కాని నామ్‌బియాలాంటి ప్రత్యక్ష సమస్యలో పరిష్కారం సాధ్యం కాలేదు. అది అంతర్జాతీయ ప్రాంతమని ప్రిటోరియా ప్రభుత్వంకూడా ఒప్పుకుంటుంది. కానీ అది ఐరాస పాలన క్రిందికి రాదు అన్నాడు. ఇంతకంటే ఐరాస పని ముఖ్యంగా భద్రతా సంఘానికి మరో విషాదం ఉంటలేదన్నాడు. మనకు ఎదుర్కొనే సందిగ్ధావస్థ ఏమిటంటే - భద్రతా సంఘం తన అధికారాలు వినియోగించడానికి సిద్ధంగా ఉందా లేక అ ప్రాంత ప్రజలే తమ అధికారాలు వినియోగించాలా అన్నదే.

పతాక దినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 5

డిసెంబరు 7వ తేదీన దేశమంతటా పాయింట్ దశాబ్ద పతాకదినోత్సవంపాటిస్తారు.

సైనిక నిధి, మాజీ సైనికుల వారి కుటుంబాలకు సాయపడే ఎతాక దినోత్సవానికి ఉదారంగావిరాళాలివ్వాలని రాష్ట్రపతి, ప్రధానమంత్రి తమ సందేశాలలో విజ్ఞప్తి చేశారు.

యుద్ధంలోనే గాక, పరీక్షలు, టిపాన్‌లు ఘాతకాలు వచ్చినప్పుడు ప్రజలకు సైన్యం చేసిన సాయంచూసి గర్విస్తున్నామని రాష్ట్రపతి అన్నారు.

పాయుధ దళాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత విస్తుందనీ అయితే ప్రజలుకూడా వారి పట్ల సానుభూతిని నిర్దిష్టంగా చూపాలని ప్రధాని తెలిపారు.

నావికా దినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

నేటి నావికా దినోత్సవం యిక్కడి జరిగిన నావికా దినోత్సవాలకు ప్రధాన అతిథిగా రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్ హాజరయ్యారు.

ఉపాధ్యక్షులు శ్రీ బి. డి జెట్టి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌లాల్, క్యాబినెట్ మంత్రులు హాజరయ్యారు.

నావికా దళాధిపతి అడ్మిరల్ జాన్‌కర్వెట్టి అందజేసిన అభ్యర్థనాన్ని పరిశీలించాలనీ యింకా దౌత్యవ్యవహారాలు, సీనియర్ సైనిక పౌర అధికారులు వున్నారు.

ఈ ఉత్సవాలలో ప్రధానమైనది పోలో ప్రదర్శన. ఈ సందర్భంగా "నావికా గృహం" శోభాయమానంగా అలంకరించారు.

బొంబాయి రాక

బొంబాయి, డిసెంబరు 5

రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్ నేటి మధ్యాహ్నం యిక్కడికి భారత వైమానిక దళ ప్రత్యేక విమానంలో వచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కొత్త పద్ధతులు

—కేంద్రమంత్రి శ్రీ థిల్లాన్ సూచన

భోపాల్, డిసెంబరు 5

అందుబాటులోగల ఆర్థిక వనరుల పరిమితిలో మంచిపరిణామాలను సాధించే నిమిత్తం గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి తక్కువగా ఖర్చు అయ్యే పథకాలను, పద్ధతులను రూపొందించాలనికేంద్ర నౌకా రవాణా శాఖ మంత్రి శ్రీ జి. ఎస్. థిల్లాన్ కోరారు.

"ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్"ను 37 వ వార్షిక సమావేశానికి నేడు ఆయన ప్రారంభోత్సవంచేస్తూ పై విధంగా కోరారు.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్లఅభివృద్ధికి తోడు కొండప్రాంతాలు, గిరిజనప్రాంతాలు. వెనుకబడిన ప్రాంతాలలో కమ్యూనికేషన్లు పెరుగుదలకు ప్రాధాన్యత యివ్వాలని అన్నారు. జాతీయ అభివృద్ధి పథకాలకు వీటికి అత్యంత ప్రాధాన్యత యివ్వాలని అన్నారు.

శ్రీ థిల్లాన్ ప్రయాణం చేయవలసిన విమానం రద్దయినందున సమావేశానికి ఆయన హాజరుకాలేదు. ఆయన ప్రసంగాన్ని రవాణాశాఖ అడిషనల్ సెక్రటరీ చదివారు.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు

— ఓం మెహతా

మద్రాసు, డిసెంబరు 5

షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు తెగల వారికి కొన్నిఉద్యోగాలను ప్రైవేటురంగం తప్పనిసరిగా రిజర్వు చేయాల్సిన సమస్యను పరిశీలిస్తున్నామని కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓంమెహతా అన్నారు.

ఈ నిర్ణయం తొందరగానే రావచ్చునని, దీనిపై కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డు నిన్నులు తేవడానికి ఆలోచిస్తున్నాయన్నారు.

1976 మార్చి ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డుతెగల విద్యార్థులు ప్రథములైన వారికి ఐంగారు పతకాలను అందజేస్తూ మంత్రి పై విషయం చెప్పారు.

ఐ. ఎ. ఎస్, ఐ.పి.ఎస్. ఉద్యోగాలలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డుతెగల కులాలు పూరింపబడుతున్నకేంద్రమే స్తున్నదని ఆయన అన్నారు.ఇతరసర్వీసులలోప్రమాణాలుకూడా తగ్గించి భర్తీ చేసుకోవడం జరుగుతోందని అన్నారు.

అమెరికా విద్రోహ చర్యలు ఆపాలి

లావోస్ ప్రధాని డిమాండ్

హనోయ్, డిసెంబరు 5

లావోస్ ప్రజలకు వ్యతిరేకంగా అమెరికా విద్రోహ చర్యలను కట్టిపెట్టాలని ప్రధాని కేథాన్‌సోఫాన్ లిథాన్ డిమాండ్ చేశారు.

లావోస్ పీపుల్స్ రివల్యూషనరీపార్టీ కేంద్ర కమిటి సమావేశంలో ఆయన బుధవారం ప్రసంగించారని లావోస్ వార్తా సంస్థ ఖావోపాస్ పాథెట్ లావో (కె. పి. ఎల్.) తెలిపింది. యుద్ధ నిష్టాలు పూర్తిచేయడం అమెరికా ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలన్నారు.

వివిధ సోషలిస్టు వ్యవస్థలతో ప్రమేయం లేకుండా అన్నిదేశాలతో సాధారణ సంబంధాలు నిర్మించుకోవడానికి లావోస్ సిద్ధంగా ఉన్నామని ప్రధాని చెప్పారు. లావోస్ జనతంత్ర ప్రజాతంత్ర విప్లవ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా కేంద్ర కమిటీ సమావేశం జరిగింది,

థాయ్‌లాండ్‌లో సైనిక నియంతృత్వ పౌర ప్రభుత్వం గురించి ఆయన ప్రస్తావించారు. "లావోస్ తదితర పొరుగు దేశాలతో సాధారణ సంబంధాలు కాంక్షిస్తున్నామని దజావు చేసుకోడానికి థాయ్‌నాయకులు ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలన్నారు అమెరికా థాయ్‌లాండ్‌లులావోస్‌పై శత్రుత్వం వహిస్తున్నాయన్నారు"

అంతకుముందు అధ్యక్షుడు సూపానూవాంగ్ ప్రసంగిస్తూ గత ఏడాది లావోస్ పునర్నిర్మాణ విజయాలు వివరించారు.

బంగ్లాదేశ్‌లో 61 పట్నాల్లో రాత్రి కర్ఫ్యూ : 2000 మంది అరెస్టు

హైదరాబాద్, డిసెంబరు 5

బంగ్లాదేశ్‌లోని 61 పట్నాల్లో రాత్రి కర్ఫ్యూలు విధించారని బ్రిడన్‌లోని బంగ్లా దేశీయులకు వచ్చిన లేఖలు తెలిపాయి.

నవాడే పైమ్స్ జర్నలిస్టు అంధోమాన్సన్ వెల్లడించారు గతవారం మాజీ అధ్యక్షుడు ఖాందకర్ ముష్తక్ అహ్మద్‌తో సహా 2 వేల మందిని అరెస్టుచేశారని ఆయన రాశారు.

వీరంతా ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నారని ఆరోపించబడింది "ఎన్నికల రద్దును వ్యతిరేకించిన వారికి యిది మిస్తు పేరులా కనిపిస్తోంది" అని రాశారు.

"నిల్ఫామారి ప్రాంతంలో 28 పోలీసుస్టేషన్లను పైన్యం స్వాధీనం చేసుకున్నదని బ్రిడన్‌లో పెద్ద కూరల షాపులున్న బంగ్లా జాతీయులకు ఎర్రెట్ నుండి అందిన లేఖలు సూచిస్తున్నాయి.

"బంగ్లాదేశ్‌లో 61 పట్నాల్లో రాత్రి కర్ఫ్యూ విధించారని ఇతరులు చెప్తున్నారు. ఢాకాలోని అన్ని వాహనాలను ఆపి అయిధాల కోసం గాలిస్తున్నారు. ఒకనాడు సగరానికి గర్వకారణంగా నిలిచిన పెద్దపెద్దవీధులను నరికేశారు. సాయిధులు వాటిని వాడకుండా ఈవర్యం తీసుకున్నారు." అని మాన్సన్ రాశారు.

ఇరాక్ విప్లవ వార్షికోత్సవం

బాగ్దాద్, డిసెంబరు 5

ఇరాక్ విప్లవ వార్షికోత్సవ సందర్భంగా ఇరాక్ అధ్యక్షుడు అహ్మద్ హసన్ అల్ బకర్ ప్రసంగిస్తూ

గ్రంథ సమీక్ష

త్రిజాతీయమందర్శనం అధునిక యక్షగానం

రచయిత:
అబ్బూరి గోపాలకృష్ణ
ప్రచురణ: నిర్మలా పబ్లికేషన్స్, స్టేట్ బ్యాంకు కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా
వెల: రు. 4/-

'మిక అదపాత్రతో మొత్తం 29 పాత్రలతో ఖాదీన అధునిక యక్షగానం. త్రిజాతీయమందర్శనం. ప్రక్రియ పాతదే అయినా సాంఘిక ప్రయోజనాత్మకంగా యక్షగానాన్ని రచయిత ఉపయోగించుకున్నాడు.

సూత్రధారుడు 'నేటి కాలానికి పనికి వచ్చే నీతికథ చెప్పబోతు' అని విష్టుశర్మను ప్రేక్షకులకు పరిచయం చేస్తాడు. విష్టుశర్మ కథ ప్రారంభిస్తాడు.

అది ఉజ్జయిని. ధనవంతుని సౌధాంతరాల విడుపులేని ధన కాంక్షలు. గ్రామిక జీవుల గుడిసెలలో అన్నార్తుల అకలిదాహాలు, వీటు లో చూడవచ్చు రకరకాల క్రూరత్వము, ఒకరి నొకరు దోచుకొనే దుర్భర వ్యాపారములు, అధికార మదోన్మత్తుడు అంధరాజు చక్రవర్తి పాలించెను. రాజ్యమును కిత్తులు చూసి దాని, రాజుగారు, అందగాడు విడువువ్రలు చింతించును. సంతత కోశి విలాసము, రాయవేశ్యాతుజంగుడు. ఇదీ ఆ నగర స్థితి.

కష్టజీవులకు సుఖంలేదు - సోమరిపోతులైన దోపిడీ వర్గానికి అన్ని సౌకర్యాలు - ప్రజలు గడ్డి కరుస్తున్నారు, కొద్దులు, రీదులు మిలిటరీ ప్రభుత్వ యంత్రాంగమంతా వున్నవారికే అనుకూలం, ఇంతలో తూర్పు నుంచి వచ్చిన ఒక యాత్రికుడు 1. జంగారం ఎలా తయారవుతుంది? 2. నీ ప్రజలు యేం తింటారు రోజూ? 3. ఈ క్షణంలో సజ్జనుడు యేం చేస్తాడు? అనే మూడు ప్రశ్నలు సైనికుల ద్వారా రాజుకు అందేలా చేస్తాడు ఈ ప్రశ్నలకు జవాబు చెప్పలేనందున 'ఇన్నాళ్లూ నా ఉప్పుతిని, నా నీడను బ్రతికినవాళ్లు - నా తెలివితేటలు ఉజవుచేసే సమయం మాసన్నమయినప్పుడు నాకు అక్కరకు రాకపోతే యెలా?' అని రాజు మహామంత్రిని, ఉపమంత్రులను, సేనాపతిని, శ్రీమంతుడిని పురితీయిస్తాడు.

భూస్వామిక వ్యతిరేకంగా రైతులకు అనుకూలంగా తీర్పు యిచ్చినందున పైదు నందుండబడిన పురోహితుడ్ని పిలిపించి ప్రశ్నలకు జవాబు అడిగాడు. పురోహితుడు గడువుకోరి ఆ సమయానికి వెళ్ళి 'జవాబులు శేషశ్రీ నోటిమాటలద్వారా మాత్రమే అర్థం కావు. అనిపించి చూపవలసి వుంటుంది అంధవల్లనే నా కష్టము రా హాలు దు నా శ్రీరామిన వచ్చాడు. నా సమాధానాలు అనుభవిస్తారా కనాలి' - అని చెప్పగా రాజు సమ్మతిస్తాడు

తూహాజుడు ముందుగా అంధకక్షుల జ్ఞానాన్ను ప్రజలు పులి పాదపీఠం దగ్గర పెట్టించి మొదటి ప్రశ్నకు "చరిత్రకంటే కాలాత్మ గుంచి భూమిమీద మానవుడు కాలు మోపిన రోజునుండీ, మానవజాతి కార్యాన కనిష్ట, చిందించిన రక్తం కాల్వలై పారి మాగిపోయం లేతనుకు ఇంకిపోయి సకల జీవజాతికి అవాజమైన, నిరంతరమైన అకలి సంస్థలు-వేదికి పునీభవించి బంగారమైంది. అందువల్లనే మళ్ళీ క్రమబద్ధుల కన్నీళ్ళు, ఉద్యమాల త్రిక్షమా తర్పణ జేస్తే నేకాన బంగారం భాగ్యం నుంచి వెలికిరాదు. అదీ బంగారం తయారయిన కథ" అని జవాబు చెప్పాడు.

రెండవ ప్రశ్నకు సమాధానం చెప్పే ముందు అంగరక్షకుల చేతులు వెనుకకు కట్టించి కాళ్ళకు సంకెళ్లు కట్టించి, "దేవతల ఆహారం అక్కరలేదు. నిద్రా అక్కరలేదు. ఆకలిపులుల పాలనలో ప్రజలంతా చెమటలోనూ దేవతలు అమృత పానం వలన ఆకలి బాధ, జరామరణాలు లేకుండా చేయగలిగాడు. అలాగే ప్రజలు మేలు బతికి బట్టకట్టడానికి అవసరం మేరకు భూమి పండించి ఆకలి తీర్చుకుంటారు. ఇక మూడవ ప్రశ్నకు సమాధానం చెప్పే ముందు అంగరక్షకుల చేతులు వెనుకక

ధరల పెరుగుదలపై ప్రభుత్వ నిఘా: కేంద్ర మంత్రి మోహన్ వివరణ

బెంగుళూరు, డిసెంబరు 4

ధరల విషయంలో ప్రత్యేకించి నిత్య జీవితావసర వస్తువుల ధరల విషయం ప్రభుత్వం జాగ్రత్తగా కనిపెడ్తూ వుందని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ శంకర్ మోహన్ నేడిక్కడ తెలిపారు.

వ్యవసాయం పండలు బాగా వుండటం, ప్రభుత్వం తీసుకొన్న, తీసుకొంటున్న చర్యల వలన ధరల పరిస్థితిపై మంచి ప్రభావం వుంటుందని ఆయన అన్నారు.

కర్ణాటక వాణిజ్య, పరిశ్రమల మండలి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ప్రస్తుత సంవత్సరంలో ధరలపై కొంతవత్తిడి వున్నప్పటికీ, వివిధ అర్థిక సూచనలను గమనించి తీసుకుంటే మొత్తం మీద దేశ ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగావుందని తెలిపారు.

ధరలను అదుపులోపెట్టడానికి గతకొన్ని నెలల్లో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొన్నది. ఇందులో భాగ్యతైలాలు, ముడి వస్త్రాలు లాంటివి దిగుమతి చేసుకోడానికి ఏర్పాట్లు చేయడం, నూనెగింజలు, భాగ్యతైలాలు, ముడి వస్త్రాలు లాంటి కీలకవస్తువులను పరపతి కట్టుదిట్టం చేయడం, ఎక్కువ మొత్తంలో పంపిణీదార విడుదల, దొంగనిల్వలను వ్యతిరేకంగా చర్యలు తీవ్రతరం చేయడం వున్నాయని ఆయన తెలియచేశారు.

ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ధోరణులు ప్రోత్సాహకరంగా వున్నాయని దన్నారు.

క్రితం సంవత్సరంలాగా ఈ సంవత్సరం ఖరీఫ్ పంటకు వాతావరణం అంతగా మంచిగా లేకున్నా, ఖరీఫ్ పంట ఉత్పత్తి క్రితం సంవత్సరానికి దగ్గరగానో లేకకొంచెంతక్కువగానైనా వుంటుందని, రాబోయే పరిస్థితి బాగా వుందని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల వాడకం 32 శాతం పెరిగిందని తెలిపారు.

ప్రస్తుత సంవత్సరంలో అహారధాన్యాలు, నూనె గింజలు, వస్త్ర ఉత్పత్తికూడా క్రితం సంవత్సరం ఉత్పత్తికి దగ్గరగా వుండవచ్చునని, చెరకు ఉత్పత్తి బాగా వుండవచ్చునని, జనుము పంట యింకా బాగా వుండవచ్చునని ఆయన అన్నారు.

ప్రస్తుత సంవత్సరంమొదటి ఆరు నెలల్లో (ఏప్రియల్‌నుండి సెప్టెంబర్) పారిశ్రామిక ఉత్పత్తి అభివృద్ధి 12.6 శాతం వుందని, క్రితం సంవత్సరం యిదే కాలంలో 3శాతం మాత్రమే వుందని తెలియచేశారు.

ప్రభుత్వరంగ పరిశ్రమల నిర్వహణ సంతృప్తికరంగా వుందని, 1976 77సంవత్సరం పారిశ్రామిక ఉత్పత్తి క్రితం సంవత్సరంకన్నా దాదాపు 10శాతంవుంటుందని అన్నారు.

ప్రధాని చేపుష్ప ప్రదర్శన సందర్శన

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి ఉదయం పుష్ప ప్రదర్శనను తిలకించారు. ఆమె అరగంటసేపు వివిధ రకాల పుష్పాలను చూస్తూ తన్మయత్వం చెందారు.

ఆమె వెంట ఆమె కోడలు సోనియా గాంధీకూడా వున్నారు. పలురకాల చామంతి పూలు, డాగన్ విల్లాస్ తదితర పూల మొక్కలు కుండలలో ప్రదర్శించబడ్డాయి.

భారత యువ మహిళా క్రిస్టియన్ అసోసియేషన్ యీ ప్రదర్శనను ఏర్పాటుచేసింది.

"అడ్డు గోడలను అనుమతించొద్దు"

అబ్దుల్లా విజ్ఞప్తి

శ్రీనగర్, డిసెంబరు 4

మనం బలమైన, ఐక్యమైన దేశంగా వుండాలంటే మన సామాజిక దృక్పథమే పూర్తిగా మారిపోవాలని జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా అన్నారు.

రేపు తన 71 వ జన్మదినోత్సవం సందర్భంగా నగర చౌరస్తా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా మాట్లాడారు.

పరదేశీ వాసులు సృష్టించిన అడ్డుగోడలు చేత ఐకమత్యం దెబ్బతీయడానికి అనుమతించరాదని ఆయన తన జన్మదిన సందేశంలో కోరారు.

ప్రజలలో చీలికను సృష్టించే దేనైనా మనకు సంబంధించినదే. మనదైన ప్రత్యేక ముఖ, ప్రత్యేక బలం. ప్రత్యేక మతం అన్న మార్గంలో ఆలోచించరాదు. మన మంతా మనం భారతీయులుగా వుందాం" అని ఆయన విజ్ఞప్తి చేశారు.

కావలిలో పడ్రాసు-హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్

విజయవాడ, డిసెంబర్ 4

కావలి శ్రీవెంకటేశ్వరపాలెం మధ్య నవంబర్ 17 న రైలు ప్రమాదం జరిగిన సందర్భంగా కావలి ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నెల 15 నుండి 6/14 మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు కావలిలో 2 నిముషాలసేపు స్టేషనుపుతారు.

తిరుగుప్రయాణం కోచ్

131/1 2 జయంతి జనతా ఎక్స్‌ప్రెస్‌లో నిజాముద్దీన్-విజయవాడ 3 టైర్ బోగీలో విజయవాడ స్టేషనుకు 1977 జనవరి 1నుండి సీటర్న్ ఆర్డ్ కోటా క్రింద ఎనిమిది బెర్త్‌లను కేటాయించడం జరిగింది.

పూనా జిల్లాలో కలరా

పూనా, డిసెంబరు 4

పూనాజిల్లా దౌండ్ తాలూకాలో కలరాలో ఇప్పటికి 13 మంది మరణించారు. పూనా జిల్లాలో కలరాలో మొత్తం పాతిక మంది మరణించారని జిల్లా కలెక్టర్ ప్రకటించాడు.

77 సెప్టెంబరు మెట్రిక్‌కు అనుమతికై విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 4

ఆంధ్ర మెట్రిక్యులేషన్ 1977సెప్టెంబరు పరీక్షకు కూడ విద్యార్థులకు దరఖాస్తును పీజు చెల్లించడానికి అనుమతి యివ్వాలని ఆంధ్రప్రదేశ్ ట్యూటోరియల్ టీచర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది.

సమావేశం యిటీవల ఒక్కడి జరిగింది. 1978 మార్చినుండి అవకాశము యివ్వరని ప్రకటించుట వలన 1977 సెప్టెంబరు పరీక్షకు వెళ్ళవలసి అవకాశం వుంటుగలదని విద్యార్థులు ఆశిస్తున్నారని పేర్కొన్నది.

ఇంటర్ పరీక్షకు వయస్సులో నిమిత్తం లేకుండా పదవ తరగతి పరీక్షలో కృతార్థులై రెండు సంవత్సరాలు గడిచి వుంటే అటి వారు పరీక్షకు వెళ్ళవలసి అనుమతి యివ్వాలని, 17 సంవత్సరాల నిండవలసిన గడువు రద్దు చేయగలగాలని, సైన్సు సబ్జెక్టులో ప్రయోగాలు చేసే విద్యార్థులకు ప్రాక్టికల్సు కేసు కోవటానికి ఇనీసం ప్రతి పాఠశాలకు ఒక వాతావరణైన కేంద్రంగా యి వ్వ వలసిన విజ్ఞప్తి చేసింది.

శ్రీ యస్. చిరంజీవులు అధ్యక్షులుగా శ్రీ కె. పట్టాభిరామయ్య, శ్రీ కె. నాగేశ్వరరావు ఉపాధ్యక్షులుగా, శ్రీ కె. రామచంద్రరావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ టి. వి. కామేశ్వర్ ఏసాడ్, శ్రీ యస్. సత్యమూర్తిలను సహాయ కార్యదర్శులుగా సమావేశం ఎన్నుకొన్నది.

త్వరలో మరిన్ని సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైళ్ళు

మంత్రి శ్రీ ఖురేషి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

వివిధ స్టేషన్లలో ఢిల్లీని కలుపుతూ మరిన్ని వేగంగా నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్ళను త్వరలో ప్రవేశపెట్టడం జరుగుతుందని రైల్వే శాఖ స్టేట్ మంత్రి శ్రీ మహమ్మద్ ఖురేషి నేడిక్కడ చెప్పారు.

అన్ని రాష్ట్ర రాజధానులనుండి ఢిల్లీకి వేగంగా నడిచే ఎక్స్‌ప్రెస్‌రైళ్ళను త్వరలో ప్రవేశపెట్టడం జరుగుతుందని రైల్వే శాఖ స్టేట్ మంత్రి శ్రీ మహమ్మద్ ఖురేషి నేడిక్కడ చెప్పారు.

జమ్ముతావి బొంబాయి సెంట్రల్‌ల మధ్య వారానికి రెండుసార్లు నడిచే ఒక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును డిసెంబర్ 24 నుండి ప్రవేశ పెడుతున్నట్లు శ్రీ ఖురేషి చెప్పారు. జమ్ము-బొంబాయిల మధ్య 2 వేల కిలో మీటర్ల దూరం ప్రయాణానికి ఈ రైలు 28 గంటలు మాత్రమే తీసుకుంటుందని ఆయన చెప్పారు. ఈ రైలులో ఎయిర్ కండిషన్ బోగీలతో సహా అన్ని తరగతుల బోగీలుంటాయని చెప్పారు.

కర్ణాటక, కేరళ ప్రజలకు సూతన సంవత్సర కానుకగా రైల్వేశాఖ 1977 జనవరి 8 నుండి బెంగుళూరు మీదుగా న్యూఢిల్లీ-తిరువనంతపురంల మధ్య కర్ణాటక-కేరళ ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టబోతున్నట్లు ఆయన ఢిల్లీలో తెలిపారు. ఈ రైలు కూడా వారానికి రెండుసార్లు నడుస్తుంది. ఈ రైలు న్యూఢిల్లీ నుండి తిరువనంతపురానికి 47 గంటలలో బెంగుళూరుకు, 36గంటల 45 నిముషాలలో చేరుకొంటుంది.

ఈ రైలు తోలార్ పెట్టాయివద్ద రెండుగా విడిపోయి ఒకటి బెంగుళూరుకు, మరొకటి తిరువనంతపురానికి వెళ్తుంది.

1977 ఫిబ్రవరి 1 నుండి హజ్రత్-నిజాముద్దీన్ - పోపాల్‌ల మధ్య ఎగలు ప్రయాణంచేసే ఒక పాస్టు ఎక్స్‌ప్రెసును ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ రైలు ప్రతిరోజు నడుస్తుంది. 1971 మార్చిమొదటి వారంలో న్యూఢిల్లీ-భాగల్‌పూర్‌ల మధ్య మరొక ఎక్స్‌ప్రెసును ప్రవేశపెడతారు అని శ్రీ ఖురేషి వివరించారు.

ఉర్దూ బోధనా భాష టీచర్లకు శిక్షణ

హైదరాబాద్, డిసెంబర్ 4

హైదరాబాద్ జిల్లాలోని నెర్మెట్, కడప జిల్లాలోని రాయచోటి, పశ్చిమగోదావరిజిల్లాలోని నరసాపురంలలోగల ఉపాధ్యాయ శిక్షణా సంస్థలలో ఉర్దూ బోధనా భాషగా మారు సెక్షను ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం ఉద్దేశ్యించింది.

ఒక్కొక్క సంస్థలో 75 మందిని చేర్చు పనెందుకు అవకాశం వుంటుంది. యిది వెంటనే పనిచేయడం ప్రారంభిస్తాయి.

అవసరం సెక్షన్ల నిర్వహణకు అవసరమైన సిబ్బంది ఖర్చును, అలాగే ఒక్కొక్క విద్యార్థికి నెలకు రు. 60 ల దామన స్టైపెండ్‌ను ప్రభుత్వం అమోదించింది.

ఈ విధంగా ఉర్దూ బోధన భాషగా ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వాలని ఉర్దూ అకాడెమి, అంజుమన్ తరక్కి ఉర్దూ లెజిస్లేటర్లు. యింకా యితర సంస్థల నుండి వచ్చిన అభ్యర్థనల దృష్ట్యా ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకున్నది.

స్త్రీ పద్మ రు. 80 వేల స్వాధీనం

బొంబాయి డిసెంబర్ 4

నంగు పేపరులాగా చెప్పుకుంటున్న ఒక మహిళా యింటి నుండి నేడు అధికారులు వస్త్ర అధికారులు హుండీలను, రు. 80 వేల విలువగల ప్రామిసరీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు.

అయితే ఇంటిని సోదా చేయడానికి అధికారులు ఇంటిముందు అందరు గుంపులు నిలబడ్డాయిన శిక్ష మార్గం అమె విధించగల్గింది. చివరకు పోలీసులు బలప్రయోగం చేసి బలవంతపరచగా అమె తలుపులు తీయలేదు. ఎన్నడూ అదాయపు పన్ను, సంపద పన్ను చెల్లించిన పాపానపోని ఈమెపై ప్రస్తుతం రు. 1 లక్ష విలువచేసే ఇల్లు, రు. 28 వేలు విలువచేసే కారు వున్నాయి. గత నెలలోనే రు. 1 10 లక్షలకు ఒక ఇంటిని, రు. 24 వేలకు ఒక కారును నిర్మించుకుందని అధికారులు చెప్పారు. అమెకు ప్రత్యక్షంగా కన్పించే ఆదాయమార్గాలేవీ లేవని అధికారులు చెప్పారు.

కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు వల్ల ఒకరు మృతి

హైదరాబాద్, డిసెంబర్ 4

ఇండియన్ డెటోనేటర్స్ లిమిటెడ్ కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి ఒక వ్యక్తి మరణించాడు. మరో ముగ్గురు గాయపడ్డారు.

బుధవారం సంభవించిన ఈ ప్రమాదం వల్ల రు. 10 వేల విలువగల ఆస్తి నష్టం కూడా సంభవించింది.

పేలుడువల్ల గాయపడిన సూపర్‌వైజర్ శ్రీ డి. వెంకయ్యను ఆసుపత్రిలో చేర్పించిన అనంతరం మరణించాడు.

గాయపడ్డ వారిలో డిప్యూటీ మేనేజర్ శ్రీ వి. వి. రావు, కార్మికులు శ్రీ డి. బ్రహ్మం, శ్రీ డి. శ్రీనివాసరావులు వున్నారు.

జాతీయ కార్యక్రమాలకు పత్రికల సహకారం

ప్రధాని దూత శ్రీ యూనస్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 4

కార్యక్రమాలలో దేశంలో ముఖ్యమైన అన్ని జాతీయ కార్యక్రమాలలో సమాజంలోనిఅన్ని వర్గాల సహకారాన్ని, భాగస్వామ్యాన్ని సేకరించడానికి వార్తాసంస్థలు కృషిచేయాలని ప్రధాని ప్రత్యేక దూత శ్రీ మొహమ్మద్ యూనస్ నేడిక్కడ అన్నారు.

"ఇటుంటి నియంత్రణ, కమ్యూనికేషన్ల సమస్యలు" అన్న అంశంపై ప్రెస్ అసియా ఇంటర్నేషనల్, అఖిల భారత యూనాని తిబ్బీ మహాసభల ఆధ్వర్యాన జరిగిన సెమినార్‌లో ప్రసంగిస్తూ, పిల్లలను నక్రమమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచడానికి అగిన ఏర్పాట్లు లేకుండా ఎక్కువ సంతతిని కలిగివుండడం సమాజానికి, దేశానికి, మానవజాతికి వ్యతిరేకంగా చేసే ఒక నేరమని ప్రజలకు ఎదార సాధనాలు తెలియ జెప్పాలని శ్రీ యూనస్ అన్నారు

లేఖ్రయితే ముందు జరిగే పరిణామాలను పట్టించుకోకుండా అమాయకులైన ప్రజలు తమ సంతతిని పెంచుకుంటూ పోతారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాల పరిణామాలను సమాజం సక్రమంగా అనుభవించడానికి సంతు వ్యతిరేకశక్తులను బయటపెట్టడంలో ప్రచార సాధనాలు తోడ్పడాలని అయన అన్నారు.

నిర్బంధం, పత్రికల్ద్వారా ఎన్నో పరికాలు సాధించవలేమని, ప్రజలను ఒప్పించడంలో రేడియో, టెలివిజన్, వార్తాపత్రికలు ప్రముఖ పాత్రవహించాలని శ్రీయూనస్ చెప్పారు.

శ్రీ ముందుపల్లి జోగయ్య ఎన్నిక

పాలేరు ప్రాంతీయ కమ్యూనిస్టు పార్టీ ఆర్గనైజరుగా

ఖమ్మం, డిసెంబరు 5

ఖమ్మం తాలూకా పాలేరు ప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజరుగా శ్రీ ముందుపల్లి జోగయ్యను ఆ ప్రాంతీయ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల జనరల్‌బాడీ ఎన్నుకున్నది.

ఖమ్మం తాలూకా, పాలేరు ప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశం ఇటీవల నేలకొండపల్లిలోవున్న ప్రాంతీయ కమ్యూనిస్టు సమితి కార్యాలయములో శ్రీ బాణాయిల్లయ్య అధ్యక్షతన జరిగింది. చుట్టుపక్కల గ్రామాలనుంచి 100 మంది పార్టీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పుచ్చాక నాగేశ్వరరావు తాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై రిపోర్టు యిచ్చారు.

జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీకన్నాటి కృష్ణయ్య సమావేశంలో ప్రసంగించారు

శ్రీ ముందుపల్లి జోగయ్య తెలంగాణా సాయుధ పోరాట కాలంలో కమ్యూనిస్టు పార్టీ దళనాయకులుగా వుండి అనేక పోరాటాలలో పాల్గొని ప్రభుత్వ అగ్రహానికిగురై తన సతీమణితో సహా చాలా కాలంపాటు అడవులలో అజ్ఞాతవాసం గడిపి అద్భుత ధైర్యప్రజల్లో ధైర్యస్థైర్యాలను నింపి 1952 సం॥ తరువాత బయటకువచ్చి, కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాలలో పాల్గొని అనేక భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో పాల్గొని తన ఆస్తి నంతా కోల్పోయారు.

1964 లో పార్టీలో చీలికలు వచ్చినపిదప హార్డ్‌లైన్ కమ్యూనిస్టుపార్టీ వైపు వెళ్ళి కొంతకాలానికి ఆ పార్టీ ఆవలంబించే తప్పుడువిధానంవలన ఎటూ తేల్చుకోలేనిస్థితిలో తన స్వంతపనులు చూస్తూ తటస్థంగా వుండిపోయారు.

ఈనాడు భారత కమ్యూనిస్టుపార్టీ విధానం దిశల ఉద్దేశంపొంది తిరిగి మాతృ సంస్థలో వుండి పేదప్రజల హక్కులకోసం తనకాలాన్నంతా వినియోగించేందుకు నిశ్చయించుకొని పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొని వాచేరు ప్రాంతంలో బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి పూనుకున్నారు.

మృతుల సంఖ్య 17కి పెరుగుదల

షివరకొట్టై బస్సు ప్రమాదంలో

మదురై, డిసెంబర్ 4

షివరకొట్టై బస్సు ప్రమాదంలో మృతి చెందినవారి సంఖ్య నేడు మరో ముగ్గురు ప్రభుత్వ ఇర్విన్ హాస్పిటల్లో మృతి చెందటంతో 17 కి పెరిగింది

మరో 18 గురు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలుస్తోంది.

మదురునుండి తాయిలపట్టి వెళుతున్న బస్సు షివరకొట్టై వద్ద ఒక వ్యానును నవంబర్ 29 న ఢీకొన్న పలితంగా ఒక మహిళతోసహా 14 మంది ప్రయాణీకులు అక్కడికక్కడే మృతిచెందారు.

టిక్కెట్టులేని ప్రయాణీకుల పట్టివేతకు సుంకుమార్ కార్యక్రమం

మద్రాసు, డిసెంబరు 4

టిక్కెట్టులేని ప్రయాణీకులను పట్టివేసేందుకు, ప్రయాణీకుల సౌకర్యాలు, పరిశుభ్రత మెరుగుపరచుటకు దక్షిణ రైల్వే ముమ్మర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నది.

ఈ విషయాన్ని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అర్. యం. నాంబియార్ తెలియచేశారు.

ఇటీవల జరిగిన జనరల్ మేనేజర్ల సమావేశంలో ఈ కార్యక్రమం చేపట్టడానికి నిర్ణయం జరిగిందని, ఈ కార్యక్రమం డిసెంబరు 5 నుండి పక్షం రోజులు కొనసాగుతుందని దక్షిణ రైల్వే పబ్లిసిటీ విభాగం ప్రకటనలో తెలియచేయబడింది.

పూనా హత్యలపై దర్యాప్తు

పూనా, డిసెంబర్ 4

రెండు రోజుల క్రితం జరిగిన ప్రముఖ సంస్కృత పండితులు కాశీనాథశాస్త్రి అభ్యంకార్ బటుంకిం మొత్తాన్ని హత్యచేసిన నిందితులకై జరుపుతున్నగాలింపులో కొన్ని ఆధారాలను సంపాదించినట్లు పూనానగర పోలీసు కమిషనర్ శ్రీ వి. వి. దాదాల్ తెలిపారు.

ఇంతవరకు ఎవరినీ అరెస్టుచేయలేదని, అయితే వివిధ దృక్కోణాల నుండి దర్యాప్తు సాగుతున్నదని చెప్పారు.

డిసెంబర్ ఒకటవతేదీన శ్రీ అభ్యంకార్ ఆయన భార్య, మనవరాలు, మనవడు, పనివానిని హత్య జేయబడిన విషయం పాఠకులకు విదితమే.

ఇప్పటివరకు సాధించిన ఆధారాల పరితంగా నిందితులను పట్టుకోగలమని కొంత విశ్వాసం అభివ్యక్తమైందని పోలీసు కమిషనర్ తెలిపారు.

ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 4

తుపాను బాధితుల సహాయానికై ముఖ్యమంత్రి నిధికి ఉదారంగా విరాళాలివ్వాలని ఆంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం నేడు చలన చిత్ర పరిశ్రమలో సభ్యులను కోరింది.

రాష్ట్ర సహకార, పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు కార్యవర్గం ఒక తీర్మానంలో యీ విధంగా విజ్ఞప్తి చేసింది.

సమావేశానికి కార్యవర్గ సభ్యులు శ్రీ సి. వెంకయ్య నాయుడు అధ్యక్షతవహించారు. గౌరవ కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ సుబ్బయ్య తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఢాకా చర్చలకు శ్రీ జగ్‌జీవన్‌రామ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

గంగానదీ జలాల పంపిణీపై డిసెంబర్ 6 నుండి ఢాకాలో జరుగనున్న మంత్రిస్థాయి చర్చలలో భారత ప్రతినిధి వర్గానికి కేంద్ర వ్యవసాయ, నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నాయకత్వం వహిస్తారు.

ఈ నెల 6 వ తేదీన జరుగబోయే ధాకా చర్చలకు వర్గంలో ఏ పే రాంగ మంత్రిత్వ శాఖలో విధాన నిర్ణాయక సంఘం అధ్యక్షులు శ్రీ టి. పార్థసారథి, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా, నీటి వాడకం శాఖ కార్యదర్శి శ్రీ సి. డి. పఠేర్, విదేశాంగశాఖ, నీటిపారుదలశాఖల లోని ఇతర సీనియర్ అధికారులుకూడా వుంటారు.

పేదలకు న్యాయ సహాయం బాధ్యత సమాజానిదే

అహమ్మదాబాద్, డిసెంబరు 5

పేదలకు న్యాయ సహాయం అందజేసే బాధ్యత సమాజానిదేనని, పేదలకు, నిరక్షరాస్యులకు సహాయపడటానికి సుముఖతవున్న లాయర్ల సంస్థ అంటూ ఒకటి లేకపోవడం పెద్ద లోపమని గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్. ఓబులరెడ్డిఅన్నారు.

డిసెంబరు 11 వ తేదీన ఇక్కడ జరుగనున్న రాష్ట్రస్థాయి లీగల్ ఎయిడ్‌వర్కర్స్ సదస్సు సందర్భంగా ఆయన నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడారు.

జరగబోయే సదస్సులో జాతీయస్థాయి, జిల్లా పంచాయతీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు పాల్గొంటారని శ్రీ రెడ్డి తెలిపారు

గ్రామ ప్రాంతాల్లో సంచార బ్యాంకులు

మంత్రి సూచన

హైద్రాబాద్, డిసెంబరు 5

గ్రామ ప్రాంతాలలో సంచార బ్యాంకులు నెలకొల్పవలసిన గ్రామీణ ప్రజల కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయని జేనేత శాఖమంత్రి శ్రీ కె. వి. కేశవులు అన్నారు.

రిజర్వు బ్యాంకు విధానాల మూలంగా పారిశ్రామికులకు రుణాలిచ్చే బ్యాంకుల సిద్ధాంతాల్లో పెద్దగా మార్పురాలేదని ఆయన అన్నారు.

అయితే పరిశ్రమలకు అర్థికసహాయం, అన్న అంశంపై జరిగిన అంతర్జాతీయ గోష్ఠిలో ముగింపు ఉపన్యాసమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

బ్యాంకులు తప్పనిసరి తామే పరిశ్రమలుగా పరిగణించబడే భాగస్వాములుగా భావించాలని, దుబారా పరిశ్రమలను క్రమేణా యాంత్రీకరణ చేసి, అయిన పరిశ్రమలుగా మార్చాలని ఆయన సూచించారు.

స్వయం ఉపాధి కల్పనా విధ్యాధ్యయనం లేనందువల్ల ప్రభుత్వం ఇస్తున్న విద్యారంగంలో డబ్బు ఎక్కువ అవుతున్నదని అన్నారు.

ధారీ, అయిన పరిశ్రమలు ఒకదాని కొకటి పరస్పర సహాయకారిగా పనిచేయాలని సూచించారు.

ఖమ్మం పట్టణ యువజన సమాఖ్య ప్రత్యేక సదస్సు

ఖమ్మం, డిసెంబర్ 5

ఖమ్మం పట్టణ యువజన సమాఖ్య ప్రత్యేక సదస్సు ఇటీవల స్థానిక మార్కెట్ భవన్‌లో జరిగింది. సదస్సుకు శ్రీ జి. కిషన్, శ్రీ శంకరలింగం శ్రీ ఏసులు అధ్యక్షత వహించారు.

ఇటీవల తనికెళ్ళలో జరిగిన రాష్ట్ర యువజన సమాఖ్య కాన్పిల్ నిర్ణయాలను, రాష్ట్ర యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ టి. వి. చౌదరి వివరించారు. శ్రీ యం. సంగయ్య సందేశమిచ్చారు.

జిల్లాలో జరిగిన కార్యకలాపాల పై జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పత్తి వెంకటేశ్వర్లు వివరించారు. ఖమ్మం పట్టణంలో వెయ్యిమంది యువజన సంఘం, 9 వందలు బాలసంఘం, వందమందిని యువ మహిళా సంఘం సభ్యులుగా చేర్పించేందుకు, ఒక వంద "యువజన" పత్రిక చందాలు చేర్పించేందుకు నిర్ణయాలు తీసుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ షాబిర్ సాహెబ్, ఉపాధ్యక్షులుగా శ్రీ యం. తులయ్య, శ్రీ వి. వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా శ్రీ బి. బాబు, సహాయ కార్యదర్శులుగా శ్రీ యం. డి. సాదిక్ హుస్సేన్, శ్రీ నాగేశ్వరరావు, కోశాధికారిగా శ్రీమతి ఇ. సరోజనూరిరావు సాటుగా 11మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. (వి. వి.)

సల్గాండలో సంక్షేమ దినోత్సవాలు

నల్గొండ, డిసెంబరు 5

హరిజనులు, యితర వెనుకబడినవర్గాలవారు ప్రజలను స్థానిక హాస్టళ్ళ రేవాయంలో ప్రవేశం చేయుటందాలా ఇక్కడ సాంఘిక సంక్షేమ దినోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

జిల్లాకలెక్టర్ శ్రీ టి. నాగరత్నం, ఐ.ఎ.ఎస్. శ్రీ పి. పెద్దారెడ్డి, అదికారులు యస్. పి. శ్రీ యం. యల్. హాలుబాబు, కార్యనిర్వహకులు శ్రీనాగరత్నం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం తర్వాత గ్రామ్లపూడిపట్టణ 1500 మందికి సహపంక్తి భోజనాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులంతా పాల్గొన్నారు.

సాయంత్రం 8 మంగళంతర. సభలో జరిగాయి. దండపల్లిపల్లి శ్రీ పి. గోపాల్ రెడ్డి, శ్రీమతి నాగరత్నం, పి. సుధారెడ్డి, శ్రీ పి. జగన్నాథ్ (ఐ.ఆర్.టి.యస్) లు అతిథులుగా పాల్గొన్నారు. తర్వాత జిల్లాకలెక్టర్ ప్రభుత్వ మిచ్చే బహుమతులు గెలుచుకున్న పలువురు విద్యార్థులకు సర్టిఫికేట్లు, షీల్డులు బహుమతులను పంచి పెట్టారు. కళ్ళాలు టైప్‌రైటింగ్ అసిస్టెంట్ పరీక్షలు పాసయినవారికి సర్టిఫికేట్లు అందజేశారు.

వరదల నిరోధానికి దీర్ఘకాల పథకాలు

వ్యవసాయమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

వరదలకు సంబంధించిన సమస్యలను పరిష్కారం స్వల్పకాలికంగా మాత్రమే గాకుండా దీర్ఘకాలిక లక్ష్యంతో అవసరమైన వ్యూహాన్ని రూపొందించాల్సిన అవసరం వుందని నేడిక్కడి జాతీయ వరదల కమిషనుకు ప్రారంభోత్సవంచేస్తూ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు

ప్రస్తుతం దేశంలో చేపట్టిన వరదనిరోధక చర్యలను క్షుణ్ణంగా సమీక్షించిన పిదప ఈ వ్యూహాన్ని రూపొందించాల్సి వుందని అయన అన్నారు.

"రాష్ట్రీయ వర్ష అయోగ్" అని అభివర్ణయతంగా పిలవబడే ఈ కమిషన్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో వరదల బెడదను నిరోధించడమే కాక 20 లేక 20 సంవత్సరాల్లో లక్షలు జరిగే జాతీయ ప్రయోజనాలను రూపొందిస్తుంది. ఈ కమిషన్ ఏర్పడిన రెండు సంవత్సరాల్లో అందజేస్తుందని భావించబడుతుంది.

హరియానా గవర్నర్, అయోగ్ చైర్మన్ శ్రీ కె. ఎల్. రావు మాట్లాడుతూ ఈ కమిషన్ ఏ విధి చేయడం ప్రారంభించిందని ప్రస్తుతం వివిధ రాష్ట్రాలనుండి సమాచార సేకరణకై ప్రశ్నావళిని రూపొందించడం గడిచి అర్థవంతమైన సర్వేలు జరుగుతున్నవని, సమాచారసేకరణకు కొంత కాలం పడుతుందని తెలిపారు.

రాష్ట్రీ ప్రమాణాలు వరదలు దైర్ఘ్యపడే సమస్యలను, ఇంతవరకు తీసుకొన్న తర్వాత ప్రాతమిక నివేదికలు పంపాలని కమిషన్ కోరుతున్నదని తెలిపారు.

మానవోలులో వేసెక్టమీ క్యాంప్

సుధీర, డిసెంబరు 5

ఖమ్మంజిల్లా మధిర తాలూకా మానవోలు గ్రామంలో వేసెక్టమీ క్యాంప్ నిర్వహించి 72 అపరేషనులు చేశారు.

ఈ అపరేషన్లను డాక్టర్లు కె. ప్రభాకరరావు, సత్యనారాయణ, సోమనాథరావులు నిర్వహించారు.

క్రీడారంగం

డేవిస్‌కప్ డబుల్స్‌లో భారత్ విజయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 పర్యటన మండలంచే 169/8 పరుగులు

భారత-ఇజాయిల్ మధ్య యిక్కడి జరుగుతున్న తొలిమండలం డేవిస్‌కప్ క్వార్టర్ ఫైనల్స్ డబుల్సులో నేడు భారత్ అరంగేట్రం పజయ అమృతరాజ్-అనంద్ అమృతరాజులు 6-3, 1-3, 6-2 స్కోరుతో జ. పాన్ పరెలిన జనోకామిబజ్జు, ఎన్ యిహిరాయిలను ఓడించారు. దీనితో భారతజట్టు 2.1 ఆధిక్యత సాధించింది. రేపు రివర్స్ సింగిల్సు పోటీలు జరుగుతాయి.

రాష్ట్రపతి శ్రీ

తుపాను నష్టాన్ని అంచనా వేయడంలో సంఘ సేవకుల తోడ్పాటును ఆహ్వానించాలి

కావలిలో తుపాను బాధిత రైతుల సభలో శ్రీ వై. వి. కృష్ణారావు సూచన

(విశాలాంధ్ర విలేకరి)

కావలి, డిసెంబరు 5

నిన్న ఇక్కడి పంచాయతీ ఆఫీసులో జరిగిన తుపాను బాధితులైన రైతుల సహకార సేవలో రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగించారు.

జిల్లాకార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పట్టపాటి వెంకట సుబ్బయ్య సభకు అధ్యక్షత వహించారు.

కావలి తాలూకాలో తుపానువల్ల పారజీవితం ఏ విధంగా స్తంభించి పోయిందో గిడ్డంగులు, గుడిసెలు, జవహర్ భారతి, జి. డి. నాయుడు స్కూలు నష్టపోయిందీ తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ వి. వి. నరసింహారావు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇటువంటి తుపాను ముప్పు నష్టం లేదని, 40 రోజులలోనే వాలుగు తుపానులు వచ్చాయనీ 1930 తరువాత యిటువంటి తుపాను తాము చూడలేదని, 1927లోఒక తుపాను వచ్చిందని చెప్పారనీ అయితే అది యింతటి నష్టం కల్గించలేదని శ్రీ వై. వి. కృష్ణారావు తమ ప్రసంగంలో తెలియ జేశారు. ముందు ప్రచండ మారుతం తరువాత వర్షంవల్ల విపరీతంగా నష్టం కల్గిందని ఆయన అన్నారు. కోడూరు, ఆత్మకూరు, కావలి తాలూకా గ్రామాలలో తిరిగి చూచానని, పెద్ద పెద్ద చెట్లు, పూరిపాకలు యింట్లు, పశువుల శాలలు కూలిపోవడం, అరటి, తమలపాకు తోటలు ధ్వంసం కావడం చూచానని ఆయన అన్నారు.

రోడ్లన్నీ కొట్టుకుపోయి చెట్లతో నిండి వున్నాయి.

కోడూరు తాలూకాలోని ముదివర్తి గ్రామంలాగ వరిచేలపైగా వాలుగుడుగుల వరద ప్రవహించింది. ఆత్మకూరు తాలూకాలో బ్యారన్లు పూర్తిగా కూలిపోవడం చూచానని ఆయన అన్నారు.

డిసెంబరు నెలలో పర్టీనియా పొగాకు వేయకూడదని, యింకా ఏ ఎంబులు వేయడానికి వీలులేదని అందువల్ల వర్జీనియా పొగాకుపై ఆధారపడ్డవారికి రైతులు దివ్వారని శ్రీ కృష్ణారావు అన్నారు.

నెల్లూరు జిల్లాలోనే 30 వేల యింట్లు కూలిపోయాయని మొత్తం రాష్ట్రంలో ఏ మేరకు కూలిపోయాయో ఊహించలేమని ఆయన అన్నారు.

సహాయక కార్యక్రమాల విషయం ప్రస్తావిస్తూ, నష్టాన్ని అంచనా వేసేందుకు జిల్లా కలెక్టర్ దొరవారు అధికారులను పంపారని, యిప్పుడు కోల్పోయిన పేదలకు అక్కడికక్కడే సహాయం అందజేస్తున్నారన్నారు.

నష్టం అంచనా వేయడంలో సాంఘిక సంస్థలు, సంఘ సేవకులు సహాయాన్ని తీసుకునేందుకు కూడా అధికారులు నిరాకరిస్తున్నట్లు తెలియవచ్చిందన్నారు.

ఈ సహాయాన్ని వారు సంతోషంగా స్వీకరించాలనీ, అధికారులతో ఎంతో పనిభారం తగ్గుతుందని, అయితే అధికారులు యథాతథంగా నమోదుచేసిన అవసరంలేదనీ, వారు సాంఘిక ఆర్థిక రక్షణ రిపోర్టును తనిఖీ చేసుకోవచ్చునని శ్రీ కృష్ణారావు సెలవిచ్చారు.

పూరిపాక నిర్వాసితులకు రు. 150 సరిపోదనీ, కనీసం రు. 300 అవసరమనీ, యిక రైతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన అప్పులుగానీ, వాణిజ్య, వ్యాపారులు యిచ్చిన అప్పులుగానీ, భూమి అభివృద్ధి బ్యాంకులు యిచ్చిన అప్పులుగానీ యీ సంవత్సరం వసూలుచేయకూడదనీ, ప్రభుత్వము ఉదారంగా రైతులకు రు. 6000 వరకు తక్కావీ అప్పులు మంజూరుచేయాలనీ, నష్టపోయిన విద్యా సంస్థలకు కూడా సహాయంచేయాలనీ అన్నారు.

ఆహార కార్పొరేషన్ గిడ్డంగులలో ధాన్యం నిల్వవుంటిగా, తుపాను బాధిత ప్రాంతాల్లో ధాన్యం ఎక్కువ ధరకు అమ్ముచున్నారనీ, ప్రభుత్వం వెంటనే ధాన్యం విడుదలచేసి సబ్సిడీరేట్లకు అమ్మాలన్నారు.

రైతులకు పెద్దఎత్తున సహాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలనీ, యిందుకు కేంద్ర సహాయాన్ని పొందాలన్నారు.

తుపాను నష్టాలు, సమస్యల పరిష్కారంపై ప్రదేశ్ రైతు సంఘం ముఖ్యమంత్రికీ, ప్రధాన మంత్రికీ సవివరమైన నివేదిక అందజేస్తుందని సమస్యను తాపస సభల్లో లేవనెత్తుతుందనీ, రైతులకు అన్ని విధాల సహాయం అభ్యసుంటట్లు చూస్తుందని అన్నారు.

మునుమూరు సర్పంచ్ శ్రీ కె. వి. రమణారెడ్డి, తాళ్ళపాలెం నుంచి శ్రీ ఆర్. వెంకయ్య నాయుడు, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. అలరామయ్య, చినకరాకకు చెందిన శ్రీ గోపాలరెడ్డి, మునుమూరుకు చెందిన శ్రీ సుబ్బారెడ్డి, జనోవరి సంపాదకులు శ్రీ షేక్ మస్తాన్, స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీ వి. నాగేశ్వరరావు, కావలి హరిజన పాలెంకు చెందిన శ్రీ పోళయ్యలు తోటుత ప్రసంగించారు.

ఉదయం శ్రీ వై. వి. కృష్ణారావు జవహర్ భారతిని సందర్శించి, రెక్టార్ శ్రీ డి. రామచంద్రారెడ్డిని కలిసి కాలేజీకి జరిగిన నష్టాన్ని విచారించారు. కావలిలోని హరిజనపాలెంనూ, జి. డి. నాయుడు ఇండస్ట్రియల్ పాఠశాలను సందర్శించారు. ఆగూరు పేట శ్రీయుతులు సి. రామకోటయ్య (జిల్లా కమ్యూనిస్టుసమితికార్యదర్శి) స్వర్ణ వేమయ్య (జిల్లా [illegible] యం. శంకరయ్య (జిల్లా రైతుసంఘాధ్యక్షులు) గనుసాదె రామచంద్రయ్య (జిల్లా కమ్యూనిస్టు నాయకులు) శ్రీ ఆర్. సుందరరావు (కావలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) వి. వి. సుబ్బారావు (తాలూకా వ్యవసాయ కార్మికసంఘకార్యదర్శి) శ్రీ వి. నరసింహారావులు (తాలూకా రైతు సంఘ కార్యదర్శి)లు పున్నారు. శ్రీ కృష్ణారావు ప్రభుత్వపక్షాన చూచారు. శ్రీ కృష్ణారావు ప్రభుత్వపక్షాన చూచారు. పొగాకు చేసిన నష్టం విపరీతమైన నష్టానికి గురయ్యాయి.

మగ్గం గుంటర్లోకి నీరు రావటం, పుట్టగొడుగు తత్తడి పూత పూచి, పేరుకు నీటిలోకుండా చెడిపోయింది. పేక నూలు తడిసిపోయింది. ఇక వీళ్ళపండే పూలమ్ము కాస్తా కొన్ని కూలిపోవటం, కొన్ని దెబ్బతినటంవటం, మగ్గాలు యితర సామానులు విరిగిపోవటం, విచ్ఛిన్నమై పోవటం జరిగింది.

ఈ మూడు తాలూకాల్లోని 10 వేల మగ్గాలున్నాయి. చేనేత కెంద్రమయిన పంగిళ్ళ గిరిలో 6 వేల మగ్గాలున్నాయి. పిడిపై ఆధార పడిన 30 వేలమంది జీవోపాధి దెబ్బతింది. తిన్నా తినక పోయిన అలాగే బుమిరి పోతుంటారు.

కనుక వారు ఈ పరిస్థితినుండి కోలుకోవాలంటే కొన్నప్పుడుతుంది. కనుక ఈ విపత్కర పరిస్థితినుండి చేనేత వారిని తక్షణం ఆదుకోవడంకై సహాయ కార్యక్రమాలు ప్రారంభించాల్సిందిగా జిల్లా చేనేత సంఘ అధ్యక్షులు శ్రీ గంజి మురయ్య ఒక ప్రకటనలో కోరారు.



పశ్చిమగోదావరిజిల్లా పూళ్ళ ప్రాంతంలో కోసిన వరి పనల్ని తోటి దోనెలలో వరదా నీటి నుంచి ఒడ్డుకు తెచ్చుకుంటున్న దృశ్యం

కందుకూరు తాలూకాలో పంటలకు అపారనష్టం: కూలిపోయిన వెయ్యి పొగాకు బారన్‌లు

కందుకూరు, డిసెంబరు 5

ప్రకాశంజిల్లా కందుకూరు తాలూకాలో రెండు దఫాలుగా దీపిన తుపానుకు, కురిసిన వర్షాలకు వేం హెక్టార్లలో పైర్లు దెబ్బతిని రైతాంగం, యితర పేదప్రజానీకం అపారనష్టానికి గురయ్యారు.

ఎర్రనేలలో వేసిన ముద్దుగు పైర్లు జొన్న, ఆముదాలు, జనుము, కంది, వగైరా అన్నీ 17 వ తేదీ తుపానుకు వేల ఎకరాలలో తుడిచిపెట్టుకు పోయాయి. తర్వాత మళ్ళీ 25 వ తేదీ తుపాను. వర్షానికి సుమారు 20 వేల హెక్టార్లలోని వర్జీనియా పొగాకు 75 శాతం మొక్కలు నీటిలో మునిగి పోయాయి.

మళ్ళీ నారు దొరకటమే కష్టంగా వుంది, అది కనీసం మూడు రు. 200 వుంది. తుపాను ముందు వేసిన జొన్న, పరగ వర్షానికి మురిగి పోయాయి. పైర్లు వేయాల్సిన మూములు వల్లం కావడంవల్ల యింకా నెల రోజులయినాని అవవు. అదును పోతుందేమో నని రైతులు తహతహలాడుతున్నారు.

ఈ తాలూకాలో మరో ప్రధాన పంట యిన మిర్చి వేల ఎకరాలు నీట మునిగి పురుగేసి మొక్కలన్నీ చచ్చిపోయాయి.

తాలూకాలో నందలపూరులో 100, పీర రాయునిపాలెంలో 80, తాళవరంలో 80, కనపల్లం దువ్వలపాడులో 40 యిలా సుమారు 100 గ్రామాలలో మొత్తం 1000 బ్యారన్‌లు పడిపోయాయి.

పంటలు, యిప్పు, బ్యారన్‌లు తదితరాల నష్టం రు. 1 కోటి దాకా వుంటుందని అంచనా.

కనుక అపారనష్టానికి తాలూకా రైతాంగాన్ని, పేదప్రజలను అత్యవసర ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టి అదుకో వలసిందిగా తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కె. సదరాలెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

భూమిశిస్తు, వాణిజ్య పన్నుల రెమిషన్‌కొరకు తక్కావీ రుణాలివ్వాలని, కనీసం వ్యాపారం పంటలు వేసే పోరాలకు ఎకరానికి రు. 500 తక్కావీ రుణాలు యిప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చేనేతకుటుంబాల దీనావస్థ

గుంటూరు జిల్లా సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబరు 5

సవంబరు 4 నుండి ప్రారంభమైన దాదాపు ఒకటిగాలవచ్చిన తుపాను, భారీవర్షాలవల్ల వ్యవసాయదారుల తర్వాత చేనేతవారు తీవ్రంగా నష్టపోయారు. పైగా యింటిలోని వారంతా రోజుకు 10 గంటలు పనిచేస్తేగాని పొట్టగడవని వారు చేసేపనులే దెబ్బతిని దీనాతి దీనమైన స్థితిలో వున్నారు.

ఈ తుపాను మూలంగా గుంటూరు జిల్లాలోని రేపల్లె, తెనాలి, బాపట్ల తాలూకాలు విపరీతమైన నష్టానికి గురయ్యాయి.

మగ్గం గుంటర్లోకి నీరు రావటం, పుట్టగొడుగు తత్తడి పూత పూచి, పేకనూలు తడిసిపోకుండా చెడిపోయింది. పేక నూలు తడిసిపోయింది. ఇక వీళ్ళపండే పూలమ్ము కాస్తా కొన్ని కూలిపోవటం, కొన్ని దెబ్బతినటంవటం, మగ్గాలు యితర సామానులు విరిగిపోవటం, విచ్ఛిన్నమై పోవటం జరిగింది.

ఈ మూడు తాలూకాల్లోని 10 వేల మగ్గాలున్నాయి. చేనేత కెంద్రమయిన పంగిళ్ళ గిరిలో 6 వేల మగ్గాలున్నాయి. పిడిపై ఆధారపడిన 30 వేలమంది జీవోపాధి దెబ్బతింది. తిన్నా తినక పోయిన అలాగే బుమిరి పోతుంటారు.

కనుక వారు ఈ పరిస్థితినుండి కోలుకోవాలంటే కొన్నప్పుడుతుంది. కనుక ఈ విపత్కర పరిస్థితినుండి చేనేత వారిని తక్షణం ఆదుకోవడంకై సహాయ కార్యక్రమాలు ప్రారంభించాల్సిందిగా జిల్లా చేనేత సంఘ అధ్యక్షులు శ్రీ గంజి మురయ్య ఒక ప్రకటనలో కోరారు.

చిలకలూరిపేట ఏరియాలో ప్రత్తి, వరి పైర్లకు నష్టం

గుంటూరు జిల్లా చిలకలూరిపేట ఏరియాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ప్రత్తి, వరి పైర్లకు విపరీత నష్టం సంభవించింది.

ప్రత్తికాయలు కుళ్ళిపోయాయి విపరీతంగా పురుగొచ్చింది. ఎకరానికి 10 క్వింటాళ్ళు అవుతుందని ఆశించిన ప్రత్తి 2 క్వింటాళ్ళు కూడా అయ్యేట్లు లేదు. ఎకరానికి రు. 5 వేలు దాకా అప్పుపెట్టారు. వరపైరు పూర్తిగా పాడైపోయింది. మొలకొస్తున్నది.

కనుక వెంటనే శిస్తు రెమిషన్‌ను నీటి తీరువా పన్నును రద్దుచేయాలని, వ్యాపారులు రుణాలు, వాయిదా చేయాలని తిరిగి రుణాలు యివ్వాలని ఏరియా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ గాత్రం నాగయ్య ఒక ప్రకటనలో కోరారు.

శ్రీ దశరథరామిరెడ్డి పర్యటన

ఆంధ్రప్రదేశ్ కాపు సంఘ స్వీకరి శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి నవంబరు 30 న కావలి తాలూకాలో తుపానుకు గురైన గ్రామాలలో, పట్టణంలో తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించారు. ఆయనతో సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కె. యానాదిరెడ్డి, ఆర్. డి. ఓ శ్రీ సి. ప్రకాశరెడ్డి, తహశీల్దారు శ్రీ వి. కృష్ణమూర్తి తదితరులు వున్నారు.

నామవరపుపాడు, తాళ్ళపాలెం, జక్కపల్లి, గూడూరు గ్రామాలలో దెబుపులను ఆయన పరిశీలించి, నష్టాన్ని అంచనావేసి, వీలైనంత త్వరలో మరమ్మతులు జరగగల పని స్థానిక ప్రజలకు హామీ యిచ్చారు.

పీటీపాలెం, గొరవరం, బోగోలు, దగుల పాలెం గ్రామాలుకూడా పర్యటించి, తుపానుకు గురైన ప్రజల విజ్ఞప్తులు తెలుసుకొని, ప్రభుత్వంద్వారా వీలైన అన్ని రకాల సహాయం అందుతుందని వాగ్దానం చేశారు.

ఆయన తుపానుదెబ్బతిన్న ఇందిరానగర్ రోడ్డు జవహర్ భారతి కళాశాల భవనాలు; జి. డి. నాయుడు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు, హైస్కూలు భవనాలను కూడా సందర్శించారు.

ఆయన, సుపరిటెండెంట్ శ్రీ సి. హెచ్. రామమూర్తిరెడ్డి, రెక్టార్ శ్రీ డి. రామచంద్రారెడ్డితో చర్చలు జరిపారు. కావలి పట్టణంలో గుడిసెల గ్రాంట్లక్రింద రు. 2.14 లక్షలుసంపాదించబడిందని మున్సిపల్ కమిషనర్ చెప్పారు. కాలేజి భవనాలకు రు. 1.80 లక్షల నష్టం జరిగినట్లు అంచనా వేయబడింది.

ఇళ్ళకప్పుపై ప్రసంగం!

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా వెంకటరెడిపాలెంలో స్వర్ణ సువిధవరదనీడు ప్రవహించి 80 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు. అదే గ్రామంలో జోగల వాళ్ళకు చెందిన 40 పందులు వెల్లువకు కొట్టుకుపోయాయి. గర్భవతులుగా వున్న గూడెల అంకమ్మ, ఆదెమ్మ అనే ఇద్దరు పేద తెదీలాతి ఇళ్ళకప్పులమీద ప్రసవించారు. తల్లులు, బిడ్డలు క్షేమంగా వున్నారు. వారు షెడ్యూల్ కులానికి చెందిన వారు.

ఆర్థికసాయం అందజేత

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా ఆఫీసు వద్ద నవంబరు 25న తహశీల్దారు శ్రీ జి. పార్థసారథి, తూర్పు గూడూరుకు చెందిన 12 మందికి, పడమర గూడూరుకు చెందిన 5 మందికీ, గూడూరు టౌన్‌లో యిద్దరు మొత్తం 19 మందికి రు. 11 వేలు వరదల్లో చిక్కుపడిపోయిన, కొట్టుకుపోయిన వారి కుటుంబాలవారికి సహాయం అందజేశారు.

డా॥ సంజీవరెడ్డి పర్యటన

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యసంబంధకళాశాల డైరెక్టర్ డా॥ డి. సంజీవరెడ్డి, వరద దెబ్బతిన్న గ్రామాలలో కావలసినట్టు శ్రీ ఎ. దశరథ రామిరెడ్డి, జిల్లా వెటర్నరీ ఆఫీసర్ డా॥ శ్రీధర్ ఎస్. రాజలింగరాజు, పంచాయితీ ఆర్. డి. కంచయ్యలతో కలసి పర్యటించి జరిగిన నష్టాలను స్వయంగా అంచనా వేశారు.

ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటుచేసి వెంటనే టీకాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జరపాల్సిందిగా డైరెక్టర్ జిల్లా వెటర్నరీ అధికారికి సలహా యిచ్చారు

రాజంపేట తాలూకాలో వరదల బీభత్సం

కడప జిల్లా రాజంపేట తాలూకాలో అన్ని పైర్లు పాడాలనికి వేయబడ్డాయి. ముందు రెండు, మూడు నెలలు వర్షం పడక వరి, వేరుశనగ పైర్లు దెబ్బతిన్నప్పటికీ, తర్వాత వర్షాలు పడినందున కొంచెం కోలుకున్నాయి.

కానీ తీవ్రమైన వరదల బీభత్సంతో తాలూకాలో తూర్పు ప్రాంతంలో ప్రధానమైన నదులు, గుండ్లకమ్మ, ముష్టియేరు, చెయ్యేరు, పాపులేరు, పసుపర ప్రాంతంలోని పుల్లంగి, చెయ్యేరు పొంగి మొత్తం తాలూకానే వ్యాపించాయి.

వరదలబుచిచ్చేర్ల, పెనగలూరు, పందలూరు రాజంపేట, పుల్లంపేట, కొంతభాగం కోడూరు పిర్కాలు గురయ్యాయి.

తాలూకా, పిర్కా కేంద్రాలకు అన్ని సంబంధాలు తెగిపోయాయి.

ఈ పిర్కాల్లో వరి, అరటి, నువ్వునిమ్మ, వేరుశనగ, కరుబోజు పైర్లు విరగబడిపోయి నాశనమయ్యాయి. కొన్నచోట ఎకరాలు ముమ్మంగా నష్టపోయి ప్రాంతాలు దిన్నెలుపేసి నానాబీభత్యాన్నికి గురయ్యాయి. మొత్తంమీద కొన్నికోట్ల నష్టాలు సంభవించాయి.

ఈ తాలూకాలో వరదలకు గురైన ప్రాంతాన్నంతా ప్రభుత్వాధికారులచే పరిశీలించి యిప్పటికీ పోయినవారికి తక్షణం సహాయం అందించాలని వాణిజ్య సంబంధ పన్నులు, శిస్తు వసూళ్ళు మాఫీ చేయాలని, అన్నివరకాల అప్పులు వసూళ్ళు వాయిదా చేయాలని, ఇన్లాండ్‌జర్ల ద్వారాపొలాలపరమ్మతు చేయించి, అ ఖర్చు దీర్ఘకాలిక వాయిదాలపై తీర్చుకోవాలని, తెగిపోయిన వాగులు, వంతెనలు, చెరువుల మరమ్మత్తు వెంటనే జరిపించాలని, చిప్పేలి మీదుగా కోడూరు పోయేందుకు అనువుగా బ్రిడ్జిని నిర్మించాలని, తాలూకా రైతు సంఘం కార్యదర్శి శ్రీ టి. మునెయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తినే రెవిన్యూ మంత్రి శ్రీ నరవాలెడ్డి యీనెల 1న రాజంపేట వచ్చిన సందర్భంగా తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్. వి. సుబ్బారాయుడు, రైతుసంఘ కార్యదర్శి శ్రీ టి. మునెయ్య మెమొరాండం రూపంలో మంత్రికి అందజేశారు.

ప్రభుత్వానికిలిఖిత నమోదుకు వరదబాధితులకు సహాయం అందించబడుతుందని మంత్రి శ్రీ గాత్రం నాగయ్య ఒక ప్రకటనలో కోరారు.

వేసిన మొక్క వేసినట్లుం విడువు లేకుండా బతికినా.....

పింగళూరు కి కిలోమీటర్ల దూరాన వున్న మారెళ్ళగుంటపాలెం, నర్సాయపాలెం, పెదకొత్తపల్లి గ్రామాలు మూడూ ఒకే పంచాయతీలో వున్నా, వెయ్యి కుటుంబాలున్నా, వాలుగొండలు పైగా పొగాకు ఖ్యాసలున్నాయి. సుమారు 4 వేల ఎకరాల్లో పొగాకుతోటలు ప్రతిఏటా వేస్తుంటారు. ఇక్కడి భూములన్నీ నీటి ఆధారం లేకపోయినా, యితరత్రా భూముల్లో కూడా నీరు విరివిగా పొగాకు వేస్తుంటారు.

అలాగే వేరే సంవత్సరం కూడా, వేసిన మొక్క వేసినట్లు బతికింది. సంతోషించారు. తుపానువచ్చికొన్ని పల్లపు భూములు దెబ్బతిన్నాయి. అయినా మెరక పొలాలలో తోటలు బాగానేవున్నాయి. పోయిన తోటలు వేసుకోవటం మొదలెట్టారు. వాసి మళ్ళీ వచ్చింది తుపాను. దాంతో బాగా తోటలన్నీ దెబ్బతిన్నాయి. అయినా వర్షం తగ్గిన తర్వాత పోయిన మొక్కలు విడుపులు వేయటం ప్రారంభించారు. పూర్తయిన రెండోరోజుకే "మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు" మూడోసారి వచ్చిన తుపానుతో మొత్తం తోటలన్నీనాశనమైపోయాయి. రైతులు ఒక్కొక్క ఎకరానికి పెట్టుబడి రు. 1500 దాకా ఇవ్వవలసిన్నారు.

వారు కోసం ఊరూరా....

ఇన్సులు రైతులు పాడాపుడిగా మూడో సారి పొగాకయిన అదున్దాగా బయట్పడుతుంటే కొంతమంది తెస్తున్నారు. కొంతమంది వారు దొరక్క వెనక్కు తిరిగి వస్తున్నారు. ఇంటిమంది వారుకోసం బయల్దేరిన రైతులు పలాలమంది రోజులతరబడి ఊరూరా గాలిస్తూ తిరుగుతూనే వున్నారు.

రైతు....కూలి అవేదన

"30 సంవత్సరాల నుంచి తోటలు వేస్తున్నా యింత విపరీతం జరగలేదూరి ఓ రైతు అవేదన పడితే, "తన పొగాకువల్లా పోటీకూలీకి అప్పెట్లు పని దొరుకుతుంది. యీ పంటే లేకుంటే మాకోటి తీర్చుకోగలేం కావాలోబాబూ, అని ఆ రైతు ప్రక్కనే వున్న ఓ వ్యవసాయ కూలి ఆక్రందించాడు.

రాజమండ్రి నాడుకోసం వెళ్ళిన రైతులు యిక్కడి వాతావరణం గురించి ఫోన్‌లమీద ఫోన్‌లు చేస్తున్నారంటే వాళ్ళలో ఎంత భయం అలుముకుంటుంతో అర్థమవుతుంది.

సంతమాగులూరు సమితి ఏరియాలో తీవ్రనష్టం

ప్రకాశం జిల్లా సంతమాగులూరు సమితి ఏరియాలో యిటీవలి భారీ వర్షాల వల్ల ప్రత్తి, దొరపొగాకు భూములు పూర్తిగా నష్టపోయాయి.

గతంలో వర్షాలవల్ల సాగర్ కాల్వల క్రింద నీరు నడిచి ఎకరానికి కొన్ని బాగాణి భూములు, యిటీవల అధిక వర్షాలవల్ల కొన్ని మాగాణి భూములు తీవ్రంగా నష్టపోయాయి.

ఈ సమితిలో కలిగిన నష్టాలను పూరించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ చర్యలు చేపట్టాలని జిల్లాకార్య ఎర్పాంచ్ శ్రీ జి. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు.

నెల్లూరుజిల్లా విద్యార్థి సమాఖ్య సభ వాయిదా

నెల్లూరు, డిసెంబర్ 5

తుపానువల్ల నెల్లూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభ డిసెంబర్ 12 వ తేదీన వాయిదా పడింది.

సభలు-సమావేశాలు

విశాఖజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యాలయంలో ఈనెల 18 న ఉదయం 9 గంటకు జిల్లా సమితి సమావేశం 14, 15 తేదీలలో జరుగుతుంది.

ANDHRA UNIVERSITY

NOTIFICATION

The last date for submission of applications in the prescribed form together with the prescribed fee for admission to the B A -B Sc., B Sc. (Home Science) & B Com , Degree Examinations under New Scheme & Modified Regulations to be held in March / April, 1977 is 27 th December, 1976.

NOTE : 1) Applications received after the date prescribed will be accepted bythe Vice.Chancellor at his discretion on payment of penal fee at the following rates provided the Candidates donot present new Subjects

For the first two days (i.e 28th & 29th December) Rs. 2/-

Between Third and Tenth day (i.e., upto 6th January 1977) Rs. 10/-

Between Eleventh day and Twentieth day (i.e. upto 17th January, 1977) Rs 50/-

Applications received after 17th January, 1977 even with maximum penal fee of Rs. 50/- will not be accepted

2) Candidates appearing for the Examinations under New scheme should apply in the new application forms prescribed for these examinations supplemental and private candidates can obtain these forms from the colleges in their Vicinity. Typed or applications of previous years will not be accepted

The date forthe commencement of examinations will be notified later

(B Y ORDER)

University Office, WALTAIR, Dated : 20-11-1976. } CH. Sriramamurty, Controller of Examinations.

Endt. No. B. II/Sup/8390/76. dated 26-11-1976.

నా దిగో

బాధా నివారిణి అదనపు శక్తిగలది
ఎక్కువ చురుకయినది
చాల సురక్షితమయినది
ప్లస్‌ప్రిన్

PLUSPRIN

చాల చురుగ్గా పనిచేస్తుంది!

తలనొప్పి, పీపునొప్పి, శరీరపునొప్పులు, పంటినొప్పి, కండరాలనొప్పి, జలుబు, జ్వరము నుంచి నివారణకు ఒక బిళ్ళచాలు సురక్షితంగా మంచి నివారణ

ప్లస్‌ప్రిన్ సురక్షితము, దీనివలన మత్తుగాయడము, చెమట పడుట నష్టపోవడం అశక్తులగాడు యానీటీటీ కాదు, అలవాటుగూడాదు ఎంతయినా ప్లస్‌ప్రిన్ అనేది ఆస్ప్రిన్ కాదుగా

PLUSPRIN త్వర నివారణకు 'ప్లస్' శక్తిగలది

JAISONS

ప్రకటన

నెం. ఎస్.ఎఫ్.సి /3/76

హైదరాబాదులోని న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పొరేషన్‌లో ఈ క్రింది ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఇవి షెడ్యూల్డు కులాలు/తెగల వారికి రిజర్వు చేయబడినవి.

ఉద్యోగం: స్టెనోగ్రాఫర్ (జూనియర్)

జీతం: 330-10-380-ఇబి-12-500-ఇ బి-13-580 మామూలు అలవెన్సులు అదనం.

కనీస విద్యార్హతలు: మెట్రిక్ లేదా దానితో సమానమైన పరీక్ష. షార్ట్ హాండ్‌లో నిముషానికి 80 మాటల వేగం. టైపురైటింగ్‌లో నిముషానికి 40 మాటల వేగం.

వయస్సు: 18-35 సంవత్సరాలమధ్య.

ఉద్యోగానికి ఎంపిక చేయబడిన అభ్యర్థి పరీక్షా నియమ నిబంధనలు, పెంపు సౌకర్యాలు తదితరములు వివిధ సౌకర్యాలకు చట్టాల మేరకు, వాటికి సంబంధించి ప్రస్తుతం అమలులోవున్న ఆర్డర్ల మేరకు ఉంటాయి.

వ్రాత పరీక్షకు, ఇంటర్వ్యూకు బయట ప్రదేశాల నుంచి పిలువబడిన అభ్యర్థులకు రెండవ తరగతి రైలు ఛార్జీలు (రాకపోకలకు) ఇవ్వబడతాయి.

దరఖాస్తు ఫారాలు, ఇతర వివరాలు సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఇ.సి.ఐ.యల్ పి.ఓ. హైదరాబాద్-76 00762 నుండి పోస్టుద్వారా పొందవచ్చును. పీటికై దరఖాస్తులు ఎస్.ఎఫ్.సి కు డిసెంబరు 21, 1976న గాని అంతకు ముందుగాగాని చేరాలి. దానితోపాటు ఈ ప్రకటన సంబరు, దరఖాస్తు చేయదలచిన వివరం తెలుపుతూ 25 సెం.మి.x 10 సెం.మీ. సైజు గలిగిన 40 పైసల స్టాంపుగలిగి, స్వంత చిరునామా వున్న కవరు జతపరచాలి. ఈ దరఖాస్తు నిర్ణీత తేదీ తర్వాత చేరినా, స్వంత చిరునామా లేకగాని కవరు పంపక పోయినా పరిశీలించబడవు.

పూర్తి చేయబడిన దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ జనవరి 5, 1977

DAVP 645 (322)/76

విశాఖపట్నం పోర్టుట్రస్టు

టెండర్ నోటీస్

ఆర్. & డి. యార్డ్ నుండి డబ్ల్యు ఒ ని వరకు బైరెక్ట్ లైన్ క్రింద క్రాస్ బై పనులు నిర్వహించేందుకుగాను అనుభవం కలిగిన కాంట్రాక్టర్ల నుండి 21-12-76 మధ్యాహ్నం 3 గంటల లోపల నిర్ణీత దరఖాస్తులో సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. (అంచనా వేయబడిన విలువ రూ. 31,620/-) అదేరోజు గం. 3 తరువాత టెండర్లు తెరవబడతాయి. 20-12-76 వరకు మాత్రమే టెండర్ డాక్యుమెంట్లు ఇవ్వబడతాయి. పైన తెలపబడిన తేదీ, సమయం తర్వాత చేరిన టెండర్లు పరిశీలించబడవు. టెండర్ డాక్యుమెంట్లు పొందేందుకు గతంలో ఇబ్బందులు ఎదురు చేయబడినట్లుగా టెండరుదారులు 'ఫారం' చూపించారని, దానితో తాడాగా పొందిన సార్టిఫికెట్, అదనపు పన్ను క్లియరెన్స్ సర్టిఫికేట్ జతపరచరాదని. పర్మ్ అయితే భగ్నాన్యాయ నిక్షేపం కూడా జతపరచరాదని.

టెండర్లు పంపదలచినవారు పైరాష్ట్రియల్ లిక్విడేటర్ & ఫీల్డ్ ఎక్స్‌టెండ్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు రు 50/- లు చెల్లించి టెండర్ డాక్యుమెంట్లు పొందవచ్చును. (అకౌంట్స్ నెం 985) ఆ కార్యాలయపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డబ్ల్యు విశాఖపట్నం పోర్టు ట్రస్టు, విశాఖపట్నంకు పంపి టెండరు ఫారాలు పొందవచ్చును. అదనంగా రు. 10/-లు పంపినచో డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడతాయి. టెండరు డాక్యుమెంట్లను పంపిన డబ్బు లకై అడ్వాన్సుగా పంపిన డబ్బు ఎటువంటి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

అంతేకాక, కారణాలు చెప్పకుండా ఏ టెండరునైనా టెండర్ పేపర్లు జారీ చేయడానికి, తిరస్కరించేహక్కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్ల్యు.) కలిగియున్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్ల్యు)

ANDHRA UNIVERSITY

NOTIFICATION

1) The last date for payment of Examination fee and submission of applications for admission to all the Post-Graduate Examinations in Arts, Commerce and Science. The Pharmacy and the Diploma Examinations to be held in 1977 has been fixed to 15th December, 1976.

2) The dates for the commencement of previous and Final Examinations will be notified later.

3) Guntur is not a Centre for Private Candidates and another Centre in addition to University campus Waltair will be notified later.

4) Applications received after the dates Prescribed above will be accepted by the Vice-Chancellor at his discretion on payment of penal fee at the following rates provided the Candidates

ఉభయ గోదావరిజిల్లాల్లో రు. 62 కోట్ల పంటనష్టం

మంత్రి శ్రీ నారాయణస్వామి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబర్ 4

ఉభయ గోదావరి జిల్లాలకు ఇటీవల రాష్ట్రంలో సంభవించిన తూరు తుపానులో రు. 62 కోట్ల మేరకు పంట నష్టమైనట్లు ఆశు పరిశ్రమల మంత్రి శ్రీ నారాయణస్వామి వేడిక్కడ తెలిపారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని రెండు లక్షల 27 వేల 182 హెక్టార్లలో పంట దెబ్బతిన్నదని, సమారు రు. 47 కోట్ల మేరకు వుంటుందని అంచనా వేయబడినదన్నారు.

రు 1 37 లక్షల విలువగల 723 పశువులు మరణించాయని రు. 30.18 లక్షల విలువగల 9807 యిళ్ళు కూలిపోయాయని తెలియజేశారు.

ఆర్. అండ్ బి. రోడ్లు మరమ్మత్తుకు రు 20 లక్షలు, పంచాయితీరాజ్ రోడ్లు మరమ్మత్తులకై రు. 2 కోట్ల 50 లక్షలు అవసరమవుతాయని ఆయన తెలిపారు.

ఎర్రకాలువ, తమ్మిలేరు, కొల్లేరులకు మున్నెన్నడూ రానంత వరద నీరు వచ్చిందని. యిప్పటికి 123 గ్రామాలలో నీరు నిలిచివున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తూర్పు గోదావరిజిల్లాను సందర్శించి నంతవరకూ రు. 15 కోట్ల విలువైన 2 లక్షల 78 వేల ఎకరాలలో పంటకు నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు.

ప్రత్యేకించి కాకినాడ తాలూకా బాగా దెబ్బతిన్నదని ఆయన తెలిపారు.

ఉభయ గోదావరి జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలలోని కొబ్బరి, జీడిమామిడి, చెరకు తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అరటి తోటలకు సంభవించిన నష్టం పశ్చిమ గోదావరిజిల్లాలో పూర్తిగాను, తూర్పుగోదావరి జిల్లాలో కొంత మేరకు నష్టం వాటిల్లిందన్నారు.

ఇప్పటికే ప్రారంభం కావాల్సిన చెరకు క్రషింగ్‌ను మరో 15 రోజులపాటు మిల్లు యజమానులు వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

ధవళేశ్వరంవద్ద ఈనెల 15 కు కాపర్‌డాం నిర్మాణం పూర్తి

మంత్రి నారాయణస్వామి ప్రకటన

హైదరాబాదు, డిసెంబర్ 4

ధవళేశ్వరం ఆనకట్టకు వడిన గండిపై నిర్మిస్తున్న కాపర్‌డామ్ పని ఈనెల 15 వ తేదీకి పూర్తి అవుతుందని ఆశుపరిశ్రమల శాఖ మంత్రి శ్రీ వై. నారాయణస్వామి వేడిక్కడ తెలిపారు.

ఎచిలాయంలో పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్రంలోవరుసగా సంభవించినమూడు తుపానులవల్ల నిర్మాణంలో ఆలస్యం జరిగిందని, ఈనెల 15 వ తేదీకి పూర్తి అవుతుందని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి ఆదేశానుసారం గత ఆదివారాలుగా ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించి నేటి ఉదయం రాజధానికి ఆయన తిరిగి వచ్చారు.

కాపర్‌డాం నిర్మాణ కార్యక్రమాన్ని స్వయంగా చూశానని, అధికారులతో చర్చించిన విషయం తాను ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దీనిద్వారా పెంబర్తి పశ్చిమ డెల్టాలోని రాబీ పంటకు ఈనెలాఖరునుండి నీటి సరఫరా మొదలవుతుందని అన్నారు. నార్లు వేసుకుని రెండు పంటకు సిద్ధం కావాల్సిందిగా ఆయన రైతులను కోరారు.

కాపర్ డాం నిర్మాణం పూర్తి అవగానే తూర్పు డెల్టాకు మళ్ళింపు కాలువ ద్వారా తగిన నీటిని పంపింగ్ చేయనున్నట్లు తెలియజేశారు.

రాబీ రెండవ పంటకు గాను రైతులకు విత్తనాలు, ఎరువులు, బి ఎం. ఎస్. రుణాలను, సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

(వి. వి.)

పరుచూరులో నెహ్రూ జన్మదినోత్సవం

పరుచూరు, డిసెంబరు 5

ప్రకాశంజిల్లా పరుచూరులో సంవత్సరం 14 వ తేదీన నెహ్రూ జన్మదినోత్సవం జిల్లా కాంగ్రెస్ గ్రంథాలయంలో జరిగింది. ఆదిరోజున గ్రంథాలయ వార్షోత్సవం కూడా జరుపబడినది. సభకు పి. హెచ్. రామకృష్ణమ్మ అధ్యక్షత వహించారు.

గ్రేడరాయ ప్రాముఖ్యతను గురించి స్థానిక హై. ఆర్. ఎస్. హైస్కూలు తెలుగు పండితుడు శ్రీ బృందావనం రంగాచార్యులు ఉపన్యసించారు.

మునగాలలో సహకార సప్తాహం

ప్రథాని శ్రీమతి గాంధి జన్మదినోత్సవం సందర్భంగా మునగాల వి. సి. సి బ్యాంకు ప్రాంచి ఆధ్వర్యాన సహకార సప్తాహం నిర్వహించారు.

బ్యాంకు డైరెక్టర్ శ్రీ షేక్ ఇమాం సాహెబ్ సహకార పతాకాన్ని ఎగురవేశారు.

అనంతరం జరిగిన సభలో శ్రీ ఇమాం సాహెబ్ సహకార సంఘాల చరిత్రను గూర్చి ప్రసంగించారు.

గ్రామసర్పంచ్ శ్రీ ఉప్పుల కాంతారావు ప్రసంగించారు. బ్యాంకు మేనేజరు శ్రీ వి. వి. సుబ్బరాజు వందన సమర్పణ చేశారు.

కుటుంబ నియంత్రణలో లక్ష్యాన్ని మించిన కడపజిల్లా

కడప, డిసెంబరు 5

రాష్ట్రం చేపట్టిన కుటుంబనియంత్రణ కార్యక్రమంలో భాగంగా కడపజిల్లాలో కేటాయించిన 22 వేల సంతాన నిరోధక శస్త్రచికిత్సలను 1976 నవంబరు 28 నాటికే లక్ష్యాన్ని సాధించాయి. ఇందుకు ప్రజలు స్వచ్ఛందంగా, ప్రజలు పూర్తిగా సహకరించారు.

1976 అక్టోబరు 31 నాటికి 1621 అపరేషనులు జరిగాయి. అయితే తర్వాత 28 రోజుల్లోనే 16,788 ఆపరేషనులు పూర్తి చెయ్యబడినాయి.

1300 కుటుంబనియంత్రణ ఆపరేషనులు

ప్రకాశంజిల్లా పరుచూరులో యిప్పటికి 1300 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగినవి. పరుచూరు సమితి పిల్చింది, దగ్గవాటు హెల్త్ సెంటర్. స్కూలు టీచరు, పరుచూరు రిజిస్ట్రేషన్ అధికారుల సహకారముతో దక్షత చూపారు. వెంకటేశ్వర్లు మరియు డాక్టరు కె సత్యప్రియలక్ష్మి శస్త్రచికిత్సలు చేశారు.

శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ప్రకాశంజిల్లా సన్నగాడు రైతుల సంస్థ అభివృద్ధి అధికారి శ్రీ డి సీతారామమూర్తి బహుమతులు బహూకరించారు.

(ఉ.మి)

వాల్మీకి హర్షం

అంగోలాకు ఐ.రా.స. సభ్యత్వంపట్ల

ఐ.రా.స., డిసెంబర్ 5

అంగోలాకు ఐ. రా. స. సభ్యత్వంపట్ల ఐ.రా.స. ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డ్‌హీమ్ హర్షం వ్యక్తం చేశారు అంగోలా ప్రధానలో చేసిన పరిణామం ప్రముఖ పట్టుగా అభివర్ణించారు.

దీనివల్ల ఆఫ్రికాలో వలసవాద నిర్మూలన జరుగుతుందన్న ఆశాభావాలు ఉనికిస్తున్నాయన్నారు.

ఐ.రా.స.పాత్ర విశ్వవ్యాపితంగా పటిష్టమవుతున్నట్లు అనుభవం ద్వారా రుజువవుతున్నదని, జాతుల వర్తమాన ప్రవంతవాదాలను ప్రతిబింబించడమే కాక నేటి పరస్పరాధీన ప్రపంచ సమస్యల పరిష్కృతికి ఐ.రా.స. వద్ద తగిన సాధన సంపత్తి వున్నట్లు వ్యక్తపరుస్తున్నదని ఆయన అన్నారు.

అంతకుముందు అంగోలా విదేశాంగ మంత్రి జోస్ ఈడ్వార్డోస్ ప్రసంగిస్తూ తమ దేశం నగర్వంగా ఐ.రా.స సభ్యత్వం తీసుకుంటుందన్నారు.

సమస్త దళిత మానవ జాతికి వలసవాదానికి, నయావలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడే సమస్త ప్రజలకు అంగోలా సంపీడితం ప్రకటిస్తున్నదన్నారు.

కవితా సంకలనానికై రచనలకోసం విజ్ఞప్తి

నల్గొండ, డిసెంబరు 5

ఆనవరి 19 7 లోగా తాము ప్రచురించబోయే కవితా సంకలనంలో ప్రచురిణార్థం, తమ తమ కవితలను స్వంత చిరునామాగల కవర్లలోబాటు "బోయ జంగయ్య కార్యదర్శి నల్గొండజిల్లా రచయితల సంఘం, జెన్నకాపేజి 5-7-68/ఇ 2, నల్గొండ.5' 8001" అన్నచిరునామాకు పంపాల్సిందిగా శ్రీబోయ జంగయ్య నేడొక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ లోని రచయిత లందరికీ విజ్ఞప్తి చేశారు.

ఉన్నతాధికార్ల పదవి విరమణలు

హైదరాబాద్, డిసెంబర్ 4

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. భగవాన్‌దాస్ రేపటి సంవత్సరం మార్చి 31 వ తేదీన పదవి విరమణచేస్తారు.

అలాగే పదవికాలం ముగిసిన శ్రీ ఎ, కృష్ణస్వామి 1977 డిసెంబర్ 31 న, శ్రీ కె. వి. లాల్ 1977 అక్టోబర్ 31 న, సయ్యద్ నూరుద్దీన్ అహమద్ 1977 ఏప్రిల్ 30 న పదవి విరమణ చేస్తారు.

శరత్ జయంతి ముగింపు సమావేశం

బొంబాయి, డిసెంబరు 3

విఖ్యాత నవలారచయిత శరత్ శతజయంతి ముగింపు సందర్భంగా ఈ నెల 28 నుంచి ఇక్కడ జరిగే సాహిత్య సమావేశంలో హిందీ, తెలుగు, మరాఠీ, గుజరాతీ, ఉర్దూ, బెంగాలీ, తమిళం, మళయాళ, కన్నడ, ఒరియా, అస్సామీస్ రచయితలు వంద మందికి పైగా పాల్గొనబోతున్నారు.

రాజకీయ పరిస్థితులకనువుగా కార్మికవర్గ ఎత్తుగడలు

రాజమండ్రి సభలో శ్రీ మహేంద్ర పిలుపు

రాజమండ్రి, డిసెంబరు 5

మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా కార్మికవర్గం ఎత్తుగడను రూపొందించుకోవాలని రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ కె. యూర్. మహేంద్ర కార్మికవర్గాన్ని కోరారు.

నవంబర్ 22 వ తేదీన జరిగిన పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ విస్తృత సమావేశంలో శ్రీ మహేంద్ర పాల్గొన్నారు.

అల్యూమినియం వర్కర్ల సంఘం హాలులో జరిగిన సభకు ఆర్డ్ లేబర్ యూనియన్ అధ్యక్షులు శ్రీ అనాని శంకరరావు అధ్యక్షత వహించారు సమావేశ ప్రారంభంలో శ్రీగార్లంక మూర్తయ్యరాజు స్వాగతంచెప్పారు.

శ్రీ మహేంద్ర తమ ప్రసంగంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై సుదీర్ఘమైన వివేచన విచ్చారు. కార్మికవర్గం మారుతున్న రాజకీయ పరిస్థితుల కనుగుణంగా అలోచించాలని చెప్పారు.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ సామిల్లులో పరిస్థితిని వివరించారు.

నామిల్లు కార్మికులు శ్రీ దాసరి బాస్కరరావు వరో ఎనిమిదిమంది కార్మికులను వెంటనే విడుదల చేయాలని, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

వెయిటింగ్ లిస్టులోవున్న 500 మంది అభ్యర్థులను వెంటనే ఉద్యోగాలలో ప్రవేశపెట్టాలని ఆర్. టి. సి. అధికారులనుకోరుతూ మరో తీర్మానాన్ని సమావేశం చేసింది.

కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యోద్యోగుల సభ

కాకినాడ, డిసెంబరు 5

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యోద్యోగుల సభ సంఘ అధ్యక్షులు శ్రీ యం. భాస్కరరెడ్డి అధ్యక్షతన నవంబరు 21న జరిగింది. సభలో పట్టణంలోని వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులుకూడా పాల్గొన్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ పి. ఆదినారాయణ కార్యక్రమాల నివేదికనిచ్చారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ రామాయణం సత్యనారాయణ ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితి, పూర్వాపరాలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ప్రభుత్వం విధానాన్ని వివరించారు. ఉద్యోగులంతా ఒకే యూనియన్‌లో చేరితమ హక్కులు సాధించుకోవా లన్నారు.

అనంతరం వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు శ్రీయుతులు చింతపల్లి అప్పారావు డా॥ హుస్సేన్, గుబ్బల నారాయణ, దన రాజు, యం. నరసింహారావు, పై. వి. శర్మలు ప్రసంగించారు.

శ్రీ గొట్టుముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రికి సన్మానం

కాకినాడ, డిసెంబరు 5

ఆంధ్రా ఆయుర్వేద పరిషత్తు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు శ్రీ గొట్టుముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రికి యిటీవల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్.వి.పి.కె. సత్యనారాయణరావు అధ్యక్షతన సన్మానం జరిగింది.

శ్రీ వెంపరాలసూర్యనారాయణ శాలువతో ఆయనను సన్మానించారు. డా॥ శంకరశాస్త్రి కొండలరావు సన్మానపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు "ఆయుర్వేద మహోపాధ్యాయ బిరుదునిచ్చారు. ఆంధ్రా ఆయుర్వేద పరిషత్తు కార్యదర్శి డా॥ ఎసువు చేటి కృష్ణమూర్తి తదితరులు మాట్లాడిన అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి ఆయిత రీతిని కృతజ్ఞతలు తెలిపారు. డా॥ శంకర్ శెట్టి కొండలరావు వందన సమర్పణ చేశారు.

మాజీ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ బాడి

కాకినాడ జగన్నాథపురంలేబరుపాక్టరీలో పట్టణ షావు ఎంప్లాయీస్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం ఎస్. ఎం. యాకూబ్ అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఆర్ షాపు ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ డి. వాసుదేవ్ రామయ్య బి. డి. ఓ. శ్రీ లక్ష్మీనారాయణ, సబ్ యస్ట్రెక్టర్ శ్రీ కృష్ణస్వామి మాట్లాడారు.

అటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ కృష్ణస్వామి బహుమతి ప్రదానం చేశారు. బాబాజీ కళా మండలి వారు 'పూలరంగడు' నాటకం ప్రదర్శించారు. గ్రంథాలయ నిర్వాహకులు శ్రీ జి. వెంకటాద్రి కృతజ్ఞతలు తెలిపారు.

నల్గొండలో

నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ నిర్వహించిన వార్షోత్సవాలలో జిల్లా కలెక్టరు శ్రీ టి. నాగరత్నం మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు గ్రంథాలయాలను ఉపయోగించుకొని తమకు తాముగా విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా జిల్లా పరిషత్ వనరులనుండి జిల్లాలో మరో 10 గ్రామాల గ్రంథాలయాలు ప్రారంభింపబడ్డాయని కలెక్టరు పేర్కొనారు. నల్గొండ లయన్స్ క్లబ్ వారు విశాఖంగా యిచ్చిన రు 10 0 విలువగల పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ వారికి కలెక్టరు యిచ్చారు.

ముందుగా లెక్చరర్ అవారీటీ కార్యదర్శి శ్రీ సుందర్ స్వాగతం చెప్పారు.

సహకార వ్యవసాయ బ్యాంకుచే రు. 1½ లక్షల రుణాల పంపిణీ

మార్కాపురంలో

మార్కాపురం, డిసెంబరు 5

అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా ప్రకాశంజిల్లా మార్కాపురం పట్టణం సహకార బిల్డింగ్ సొసైటి ఆవరణలో జరిగిన బహిరంగ సభలో తాలూకాలోని 340 మంది యాదవ, వెలుకలవిన, పిన్నకాపు రైతులకు సహకార వ్యవసాయబ్యాంకు వారు రుణపత్రాలు గత నెల 18 న పంపిణీ చేశారు.

ఈ రుణాలు రు50 గ్రాంటు కొనుగోలుకు 48 మంది బహిన వర్గాలవారికి, క్రొత్త బావులను త్రవ్వకానికు నిమిత్తం. మోటర్ ఇంజన్లు పంపుసెట్లు కొనుగోలుకు 1½ లక్షల రూపాయల రుణ పత్రాలను ఆర్. డి. ఓ. శ్రీ అజీజ్ అందించారు. సహకార వ్యవసాయ బ్యాంకు అధ్యక్షులు శ్రీఅంకె రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

గిరిజనుల ఆర్థికాభివృద్ధికి కృషి

మాజీ మంత్రి వెల్లడి

కాకినాడ, డిసెంబరు 1

ఏజెన్సీ ప్రాంతాలను ముమ్మరంగా అభివృద్ధి పరచడంద్వారా గిరిజనుల అభ్యున్నతికి దోహదాలిచ్చే అవసరం ఎంతైనా వుందని గిరిజన సంక్షేమశాఖ మాజీ మంత్రి శ్రీ బీమారావు నొక్కి చెప్పారు.

జిల్లా పరిషత్ హాలులో గత నెల 26 న గిరిజన సంక్షేమానికి చెందిన శాఖ అధికారుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

త్వరితగతిన గిరిజనుల ఆర్థికాభివృద్ధిని సాధించే వుద్దేశ్యంతో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకున్నప్పటికీ అటవీ ఉత్పత్తిని స్మగ్లింగ్ చేయడం యింకా కొనసాగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

తమ మధ్య మరింత సమన్వయం, సహకారాలతో మంచి విధానపద్ధతులను అనుసరించవలసిందిగా అటవీశాఖ, గిరిజన అభివృద్ధి కార్పొరేషన్లకు సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ యు. వి. రాఘవేంద్రరావు మాట్లాడుతూ, గిరిజన అభివృద్ధి సంస్థ చేపట్టిన వివిధ పథకాలు క్రింద చిన్నపిల్లి పాడువల్ పూడు సాగునీటి ప్రాధాన్యత వివ్వడం జరిగిందని చెప్పారు.

గిరిజనులకు ఉపాధిఅవకాశాలు కల్పించే నిమిత్తం జిల్లాలో ఎంప్లాయ్‌మెంటు ఎక్సెంజ్ ద్వారా విద్యావంతులయిన నిరుద్యోగ గిరిజనుల రిజిస్ట్రేషన్ అక్కడికక్కడే చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతాలలో మలేరియా నివారణ బాధితుల్లో పంపిణీకి రు 50 వేలు అప్పు చేయడం జరిగిందన్నారు.

కాకినాడలోని సత్యదేవ శ్రీ పి. రామబ్రహ్మంకూడా మాట్లాడారు.

ప్రాజెక్టు అధికారి శ్రీ సి వి. కె రావు వందనసమర్పణ చేశారు.

శ్రీ చొక్కారావు

(1 వ పేజీ తరువాయి)

అని ఆయన సూచన చేశారు.

ప్రస్తుతం మిగిలివున్నగుంటలకుదాగాస్థాన సాగర్ ఎడియారులో 8వ ద్వారం తర్వాత ద్వారాలు అన్నీ కూడా ఏప్రిల్ 22 వ తేదీ వరకు వీటిని యిస్తారని అన్నారు.

ప్రభుత్వం 2 వ కాలువ పంట పెయ్యవద్ద అన్న ప్రాంతములలో వేసిన రైతులకు ప్రభుత్వం కతనవర్యులు గైకొంటుందని తీవ్రంగా హెచ్చరించారు. వ్యవసాయశాఖ వచ్చేఖరీఫ్‌కు విత్తనాలు సేకరించుటకు పూనుకోవాలని అదేశించారు.

ముక్కిపోయి రంగుపోయిన ధాన్యం దక్షిణ రాష్ట్రాలకు తరలించుటకు వీలుగా వున్నచోట వియ్యాలా హార్వెస్టింగుకు 11 సహకార రైస్ మిల్లులను వినియోగించుకొనాలని ప్రస్తుతం 8 మిల్లులే పనిచేస్తున్నవని, మిగిలిన వాటినికూడా పనిచేయించుటకు అవసరమైతే యస్. పి. ద ముందుకువచ్చి అగిపోయిన మిల్లులను పనిచేయించి బాగా రైతుల వద్దనుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని శ్రీ చొక్కారావు అన్నారు.

మంత్రి శ్రీ జె. చొక్కారావు గుంటూరుకు అరుదెంచిన సందర్భమున విన్న సాయంత్రం జిల్లా పరిషత్ హాలులో జిల్లా అధికారులు, అనధికారులసమావేశం జరిగింది. మంత్రితోపాటు రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్‌కూడా అరుదెంచారు.

శ్రీ వాగిరెడ్డి విజ్ఞప్తి

జిల్లా టెస్టు కమిటీ సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ఈ సంవత్సరం వర్షాభావం, తుపానుల వలిలింగా కృష్ణా, పశ్చిమ డెల్టా ప్రాంతంలో పరిపంట పూర్తిగా దెబ్బతిన్నదని కనీసం గడ్డి ఎనికికాని ధాన్యముక్కిపోయినందున కొంత వున్నదు వియ్యాంగా పనికి పనికి వస్తుందని వివరించారు.

అరటి, జామతోటలు పూర్తిగా ధ్వంసం చేయబోయినవని మిరప కు కాతం దెబ్బతిన్నదని తెలియచేశారు.

సాగర్ ఆయకట్టులో వ్రత్తిపింది, పూత రాలిపోయి పెద్దనష్టం జరిగిన్నదని, మిరప తోటలు పనికిరాకుండా పోయినవని పరిపంటలో పగానికి బగాం మింది పంకడం లేదని శ్రీ నాగిరెడ్డి తెలియ చేశారు.

ప్రభుత్వ అధికారులు ఈ తుపానులవలన 50 కోట్లు రూపాయలు నంటలుపోయిన పనటం వాస్తవం కాదని ఇంకా చాలా పెద్ద మొత్తంలో నష్టం ఏర్పడినదని అయన అన్నారు.

తక్షణ సహాయక చర్యలుగా అవసరమైతే నష్టం ప్రభుత్వం భరించి అయినా యస్. పి. సి. సి. సర్వీస్ పథకాన్ని దెబ్బతిన్న పరిధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో కాలువలు చివర భూములలో పంట పోయిన చోట్ల, మెట్టప్రాంతాలలో పంట పోయినచోట్ల శిస్తు రెమిషన్ ఇవ్వాలని, లోటులలో పూర్తిగా వాన మాయి అంటే, జామతోటలకు శిస్తురెమిషన్, మిగిలిన వాణిజ్య పంటలకు పూర్తిగా దెబ్బతిన్నచోట్లను పరిశీలించి శిస్తు రెమిషన్ ఇవ్వాలని, వాణిజ్య పంటలపై పి ఫండు వాణిజ్య పన్నును రద్దు చేయాలని కోరారు.

ఎకానికి 500 రూపాయలు చొప్పున అప్పులు యిస్తేనే కాని 2 వ కాలువ పంట వేయుట సాధ్యం కాదని శ్రీ నాగిరెడ్డి పేర్కొని శిస్తులు, తక్కావీ రుణాలు, బ్యాంకుల అప్పులు వాయిదా వేయాలని కౌలువలపైన అవసరమైతే నిమా దళాలను దియమించి బనను 2 వ కాలువ పంటకు ఇచ్చు నీరు కాలువల చివర భూములు వరకు సక్రమంగా అందునట్టు చూడాలని, పీడు పొలాలకు ఎన్నడి వరకు ఇచ్చునది అచ్చి తంగా రైతులకు తెలియ చేయాలని కోరారు.

పెద్ద ప్రాంతాల్లోనూ ఇతర పోట్ల రోడ్లు వచ్చిన సంవత్సరంలో యీ సమావేశము ఏర్పాటు చేయాలిండి. శ్రీ వాసుదేవ్ యీ మధ్య జరిగిన కార్మిక సంఘ సంఘ బోర్డు నిర్ణయములను వివరించారు.

పట్టణ యూనియన్ ప్రెసిడెంటు శ్రీ కొప్పర్తి వీరభద్రరావు స్థానిక వర్తకులు ఎంప్లాయీస్‌ను జట్టాలు అమలు జరపక పెరుగుతున్న ధరలు వివరిస్తూ. కాకినాడకు 4 గురు అసిస్టెంటు లేబరు యిన్స్పెక్టర్లను నియమించ చేయాలని లేబరు కమిషనర్ వారితో చెప్పాల్సిందిగా శ్రీ వాసుదేవ్‌ను కోరారు.

స్థానిక బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజరు శ్రీ శేషు సంహార్ని బలపర్చుకొని, హక్కులు సాధించుకోవాలని, తమ తోడ్పాటు ఎప్పుడూ వుంటుంది అని అన్నారు.

శ్రీ పాలకుర్తి రామచంద్రరావు, శ్రీ మహమ్మద్ గౌసు, శ్రీ వి. పి. రామారావు శ్రీ ఎస్. యం. యాకూబ్ శ్రీ గుండా వెంకటేశ్వర్లు కూడా మాట్లాడారు.

బూర్గంపహాడ్ తా॥ కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడి

బూర్గంపహాడ్, డిసెంబరు 5

బూర్గంపహాడ్ నుండి అశ్వారావుపేట పోయే రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తి చెయ్యాలని, భూస్వాముల ఆక్రమణలో వున్న బంజరాలు, పొరంబోకు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలని ఇటీవల ఎమ్మెల్యేజిల్లా బూర్గంపహాడ్ తాలూకా చుక్కపూరుగ్రామంలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ పట్టణ జనరల్ బాడీ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు అళ్ళ గురువప్రసాదరావు బూర్గంపహాడ్ ఏరియా ఆర్గనైజర్ శ్రీ సుందరపు మధు హాజరై దేశరాజకీయ పరిస్థితులు వివరించారు. తాలూకా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ ఖయూం కంకరయ్య అధ్యక్షత వహించారు.

వచ్చిన సంవత్సరంలో యీ సమావేశము ఏర్పాటు చేయాలిండి. శ్రీ వాసుదేవ్ యీ మధ్య జరిగిన కార్మిక సంఘ సంఘ బోర్డు నిర్ణయములను వివరించారు.

పట్టణ యూనియన్ ప్రెసిడెంటు శ్రీ కొప్పర్తి వీరభద్రరావు స్థానిక వర్తకులు ఎంప్లాయీస్‌ను జట్టాలు అమలు జరపక పెరుగుతున్న ధరలు వివరిస్తూ. కాకినాడకు 4 గురు అసిస్టెంటు లేబరు యిన్స్పెక్టర్లను నియమించ చేయాలని లేబరు కమిషనర్ వారితో చెప్పాల్సిందిగా శ్రీ వాసుదేవ్‌ను కోరారు.

స్థానిక బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజరు శ్రీ శేషు సంహార్ని బలపర్చుకొని, హక్కులు సాధించుకోవాలని, తమ తోడ్పాటు ఎప్పుడూ వుంటుంది అని అన్నారు.

శ్రీ పాలకుర్తి రామచంద్రరావు, శ్రీ మహమ్మద్ గౌసు, శ్రీ వి. పి. రామారావు శ్రీ ఎస్. యం. యాకూబ్ శ్రీ గుండా వెంకటేశ్వర్లు కూడా మాట్లాడారు.

ముడి నూనె ఉత్పత్తి పెంపుకు పథకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 5

సంవత్సరానికిఅదనంగా60 వేల టన్నుల ముడి నూనెను ఉత్పత్తి చేయటానికి పెంయు క్త రంగంలోగల అయిల్ ఇండియా ఒక పథకాన్ని రూపొందించింది. 1980 వరకు వుత్పత్తిని ఈ స్థాయిలో కొనసాగిస్తారు. ప్రస్తుతం అయిల్ ఇండియా అస్సాంలో వి నూనె గనులు మరియు సంవత్సరానికి 40 లక్షల టన్నులు పైగా ముడి నూనెను ఉత్పత్తి చేస్తున్నది.

కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా యిచ్చిన ఏటుపు మేరకు ఈ సంస్థ పై పథకాన్ని రూపొందించింది.

బోరాజాన్ ప్రాంతంలో త్రవ్విన బావులన్నింటిలో నూనెలభ్యం అయినందున సంవత్సరానికి అదనంగా 60 వేల టన్నులనూనెను అధికంగా వుత్పత్తి చేసేందుకు అవకాశమున్నాయని సంస్థ వర్గాలు తెలిపాయి.

ఈ ప్రాంతంలో అనేక బావులను త్రవ్వాలని కంపెనీ నిర్ణయించింది.

ప్రస్తుతంవున్న నూనె బావుల నుండి, భవిష్యత్‌లో త్రవ్వనున్న బావుల నుండి అధికంగా నూనెను వెలికి తీయవలాసిన ఈ సంస్థ అనేక పథకాలు తీసుకుంటున్నది.

అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రస్తుతం కొనసాగిస్తున్న పరిశోధనలో నూనె అభ్యం కావచ్చునని సంస్థ భావిస్తున్నది.

ఇప్పటికే అరుణాచల్‌ప్రదేశ్ లోనుగల బావులను త్రవ్వింది.

కత్తులతో అమ్ముతున్న ముగ్గురి అరెస్టు

తిరువతి, డిసెంబరు 5

గత శుక్రవారంనాడు తిరుమలలో పోలీసులు కత్తి లద్దు, పదలు అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

డిప్యూటి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సాంబశివావు, తిరుమల తిరుపతి దేవస్థానంఅధికారి శ్రీమద్బావులు కలిసి వారిని అరెస్టు చేశారు. వారి వద్దనుండి రెండు అరెట్ల లద్దు పదలు స్వాధీనం చేసుకున్నారు. వాటిని పరీక్షకు పంపించారు.

న్యాయ సేవా కార్యక్రమ కర్తవ్యం

న్యాయమూర్తి భగవతి సూచన

బెంగుళూరు, డిసెంబరు 4

పేదలు, దళిత వర్గాలు తమ హక్కులను తెలుసుకొనేందుకూ, న్యాయ వ్యవస్థ ఇవ్వజూపే న్యాయానికి దేశంలోని న్యాయ సేవా కార్యక్రమం తన కర్తవ్యంగా స్వీకరించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. యన్. భగవతి నేడిక్కడ అన్నారు.

దేశంలోని కోట్లాది పేద ప్రజలకు ప్రస్తుత న్యాయవ్యవస్థపై విశ్వాసం లేదని, దట్టాన్ని తమ శత్రువుగా భావిస్తున్నారని అని కేవలం పార్టీపరమైన ప్రయోజనాల రక్షణకేనని అనుకుంటున్నారని కర్నాటక న్యాయ సహాయం, సలహా బోర్డుకు ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు.

చట్టంద్వారా పేదవాన్ని తీసుకురావిదోట్టాటానికి వ్యతిరేకంగా కష్టం వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రస్తుత సహకారానికి అనుగుణంగా న్యాయ వ్యవస్థను రూపొందించడం తక్షణ కర్తవ్యమని ఆయన అన్నారు.

సామాజిక న్యాయాన్ని నిలబెట్టడానికి చట్టం వుంటారి. సమాజానికి అనుగుణంగా అది మారుతూ వుండాలని ఆయన అన్నారు.

మన న్యాయ వ్యవస్థ అగమ్యగోచరంగానూ, కాలం చెల్లి పనిగానూవుంది. మన పరిస్థితుల కనుగుణంగా దానిని పునర్నిర్మించాలని శ్రీ భగవతి సూచించారు.

గ్రామీణ ప్రజల స

పుచ్చుటయిన అచ్చుపనులకు
స్వ తంత్ర ఆర్టు ప్రింటర్స్

అమృతాంజన్
తలనొప్పులకు జలుబులకు బెణుకులకు ఇంటింటా ఉండవలసిన దివ్యౌషధము
నొప్పులకు, జలుబులకు, బెణుకులకు ఉపశమనం కలిగించే అమృతాంజన్‌ను బాగా ఉన్నచోట కొద్దిగా రాసి రుద్దండి. దానిలో చేరి ఉన్న వది శ్రేష్ఠమైన ఔషధాలు నిమిషాలమీద గుణం కలిగిస్తుందని మీరు తెలుసుకొంటారు. అరచేతి పెద్ద సీసాలో నున్న సీసాంతోను తక్కువ వెంక ఇమిడికగా చిన్న డబ్బాలోను లభిస్తుంది.
AMRUTANJAN Pain Balm Amrutanjan Ltd.
అమృతాంజన్ 80 సంవత్సరాలకు పైబడిన నమ్మకమైన దివ్య ఔషధము. అమృతాంజన్ లిమిటెడ్

Sagar Bar & RESTAURANT
Visit for QUALITY LIQUARS COURTEOUS & EXPERTISED SERVICE
OPP: VIJAYA TALKIES, Dr. RAMACHANDRARAO ROAD
సాగర్ బార్ & రెస్టారెంట్ విజయవాడ

క్రొత్త
రికరి
150 కప్పులకు పైగా ఇవ్వగల ప్యాకెట్టు ధర రూ:10.80 మాత్రమే!
Ricory INSTANT
MFD. MAX. Rs. LOCAL TAXES EXTRA
HI-STRENGTH
A COFFEE CHICORY BLEND
200 గ్రాం. ప్యాకెట్టు
Nestlé రికరి ఇన్‌స్టంట్
దాదాపు డికాక్షన్ కాఫీ దరకు డికాక్షన్ కాఫీ రుచినిస్తుంది
NPCM 30 76 TEL

రొడీషియా విమానం కూల్చివేత

సోఫియా, డిసెంబర్ 5

మొజాంబిక్ భూభాగంలోకి ప్రవేశించి దాడిజరిపిన రొడీషియా విమానాన్ని మొజాంబిక్ దళాలు కూల్చివేశాయి.

రెండు దేశాల సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలో వున్న మొజాంబిక్ పట్టణం కి వ్యాలో వ్యాలా పట్టణంపై విమానాల సహాయంతో రొడీషియా సైన్యాలు దాడిచేశాయి. ఈ దాడి ఫలితంగా రాజధాని హరారేలో దేశంలోని యితర పట్టణాల మధ్య టెలిఫోన్ సంబంధాలు దెబ్బతిన్నాయని హరారే రేడియో తెలిపింది.

ఈ దాడి సందర్భంగా పదిమంది రొడీషియా సైనికులు చనిపోయారు. ఒక్క మొజాంబిక్ సైనికుడు మాత్రం గాయపడ్డాడు.

ఒక రొడీషియా విమానాన్ని కూల్చివేయటంతోపాటు రెండు సాయుధ వాహనాలు ధ్వంసం చేయబడ్డాయి.

రొడీషియా సైన్యాల దాడి నిన్న ఉదయం ప్రారంభమై రాత్రివరకు కొనసాగింది. ఆ తర్వాత రొడీషియా సైన్యాలు ఉపసంహరించుకున్నాయి.



ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు "ఆంధ్రప్రదేశ్ దర్శిని" గ్రంథాన్ని బహూకరిస్తున్న శ్రీ వై.వి. కృష్ణారావు

"ఆంధ్రప్రదేశ్ దర్శిని" ప్రచురణ కర్తలకు ముఖ్యమంత్రి శ్రీవెంగళరావు అభినందనలు

హైదరాబాద్, డిసెంబరు 5

"ఆంధ్రప్రదేశ్ దర్శిని"ని కవిపతి ప్రచురించిన విశాలాంధ్ర ప్రచురణాలయం వారిని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ దర్శిని సంపాదకులలో ఒకరైన శ్రీ వై. వి. కృష్ణారావు, (ఎం.ఎల్.సి.) ముఖ్యమంత్రిని సచివాలయంలో, కలుసుకొని ఒక ప్రతిని బహూకరించినపుడు ఆయన పై వివరాలు వివరించారు.

ఆ గ్రంథంలో ప్రచురించిన పారిశ్రామిక ప్రగతి, ప్లానింగ్, ఇతర అంశాలను శ్రీ కృష్ణారావు ముఖ్యమంత్రికి వివరించారు. (ఏ. పి.)

'ముళ్ళపూడిలు' పై అరసం మద్రాసు శాఖ సాహిత్య చర్చ

మద్రాసు, డిసెంబరు 5

నవంబరు 28 వ తేది సాయంకాలం ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం మద్రాసు శాఖ ఆధ్వర్యాన పాడి శ్రీరాములు స్మారక భవనంలో (మైలాపూర్) గోష్ఠి సమావేశం జరిగింది. సభకు శ్రీ పాలగుమ్మి పద్మరాజు అధ్యక్షత వహించారు. శ్రీ నవీన్ వ్రాసిన "ముళ్ళపూడిలు" చర్చా వస్తువు. శ్రీ మహీధరరామమోహనరావు, జి. చితంబరి, కారణాల, వి. సూర్యారావు గార్లు చర్చలో పాల్గొన్నారు. అధ్యక్షులు శిల్పం, సిద్ధాంతం - మానవతల సంబంధంపై చేసిన వ్యాఖ్యానంతో సభ ముగిసింది.

రేడియో

మంగళవారం - డిసెంబరు 7
శక 1898 మార్గశిర్ష 16

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని; కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని; 6.45 పొలం పనులు; 6.55 వ్యాఖ్య; 7.15 చైతన్య రథం; 7.30 చిత్రసీమ - కర్ణ, నర్తనగౌరి, జ్యోతి, దేవుడులాంటి మనిషి, అక్కచెల్లెళ్ళు, సిపాయి చిన్నయ్య, ఉపకి ఉపకారి, పండంటి కాపురం; 8.20 గుంటూరు జిల్లా సమాచారాలు; 8.30 జె. విజయలక్ష్మి గానం 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రాథమిక పాఠశాలలకు; 12.40 కార్మికుల కార్యక్రమం, 1.00 చిత్రసీమ బలిపీఠం, తోటరాముడు పనిహృదయాలు, బుల్లెమ్మ, బుల్లోడు, రాజువెడలె, పొరుగింటిపుల్లకూర; 1.20 పాడి.పంట; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంపాద సేద్యపుపాఠం; 5.45 జె. విజయలక్ష్మి గానం; 6.05 స్థానిక ప్రకటనలు 6.30 గ్రామసీమలు; 6.50 మాటామంతీ; 7.15 ఇల్లు - వాకిలి; 7.45 ఈనాటి విషయం 8.00 వృత్తిలో-నాటకం; 8.45 కుటుంబ సంక్షేమం; 9.30 ప్రోగ్రాం అప్‌డేట్స్ 9.45 విజయ దీపిక - 1".30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6.00 వందేమాతరం, శుభోదయం; ప్రసార విశేషాలు, దేశభక్తిగేయం; 6.15 భక్తిరంజని; 6.50 పొలం పనులు 7.15 దైవతస్వరం; 7.30 లయవిన్యాసం; 7.45 సిక్కొక్క పెట్టు; 8.30 పి. ఎస్ శేషగిరిరావు; వయొలిన్; 9.00 ప్రసారసమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు; 12.40 కార్మికుల కార్యక్రమం, 1.00 చిత్రతరంగిణి; 1.30 వనితావళి; కాంతి కథానిక; రచన: బి. వి. ఎస్. అయ్యతపల్లి, కవిత: పి. శారదాదేవి, ఆశయాలు-సత్ప్రవర్తనాలు: తంగిరాల శోభావాణి ప్రసంగం: 2.10 ఉన్నతపాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంగీత శిక్షణ (దేశభక్తిగేయం); 6.05 కబుర్లు; 6.30 యువవాణి; 7.15 పందిపిడుగులు; 8.00 వృత్తిలో - నాటకం రచన: డి. వి. రమామూర్తి 8.30 పొన్నా - పొగడ; 8.35 వాగ్వైభవం; 9.15 స్పాట్ లైట్; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ అప్ డేట్స్; 9.45 హైదరాబాద్ వలె; 10.30 ప్రసార సమాప్తి.

కరుణానిధి కేసు విచారణ స్థగనమే ప్రాసిక్యూషన్ వాదనలు

మద్రాసు, డిసెంబరు 4

అవినీతి కేసులకు సంబంధించి కోర్టు విచారణను కోరేందుకు తమిళనాడు వల్లిక్ మెన్ చట్టం మరో అవకాశాన్ని కల్పిస్తుందని, విచారణ ముందు దశను ఆ చట్టం ప్రతిబింబిస్తుందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది శ్రీ యస్. టి. వానమలై డి యం. కె. మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిపై విచారణ జరుపుతున్న ప్రత్యేక న్యాయమూర్తి ముందు నిన్న తెలిపారు.

శ్రీ కరుణానిధిపై తమిళనాడు చట్టం క్రింద సే విచారణ జరపాలి గాని ఐ. పి. సి. 161 సెక్షన్ క్రింద జరపరాదనే డిఫెన్స్ న్యాయవాది వాదనలు సరైనవి కావని శ్రీ వానమలై అన్నారు. తమిళనాడు చట్టంక్రింద విచారణ జరిపే కమిషనర్ ఒక పోలీసువంటివాడనిఅన్నారు, రెండురకాల చట్టాలు పరస్పర విరుద్ధమైనవని భావించరాదని చెప్పారు.

ఈ వాదనలు యీ రోజుతో మూడవ రోజుకి ప్రవేశించాయి. పిండిమర యజమానినుండి అక్రమంగా శ్రీ కరుణానిధి రు. 4.5 లక్షలు ఆంబం తీసుకున్నారని, హోర్డరీ చేశారని కేంద్ర నేరపరిశోధక శాఖ కేసు పెట్టిన విషయం పాఠకులకు విదితమే.

అంతకుముందు శ్రీ కరుణానిధి న్యాయవాది శ్రీ కె. కె. వేణుగోపాల్ నిన్నటి తమ వాదనలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి నిజంగా రాష్ట్రానికి అధిపతి అన్నారు. గవర్నర్ కేవలం రాజ్యాంగ పరమైన అధిపతి మాత్రమేనని చెప్పారు.

అందువల్ల ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ తెలిపిన అభిప్రాయం చట్టవిరుద్ధమైనది. 197 (1) (బి) సెక్షన్ ప్రాపిజన్లకు విరుద్ధమైనదని శ్రీ వేణుగోపాల్ అన్నారు.

యు. పి. లో లక్ష్యాన్ని మించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

కుటుంబ నియంత్రణ లక్ష్యాలను మించి 60 శాతం పైగా ఎక్కువ ఆపరేషన్లను ఉత్తర ప్రదేశ్‌లో నిర్వహించడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ యన్ డి. తివారీ నిన్న ఇక్కడ తెలియజేశారు.

విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు లక్షల ఆపరేషన్లు చేయాలని లక్ష్యం పెట్టుకోగా 6.36 లక్షల ఆపరేషన్లను నిర్వహించడం జరిగిందన్నారు

ఫిలిం ఫెస్ట్ సభలు వాయిదా

విజయవాడ, డిసెంబరు 5

ఈనెల 11, 12 తేదీలలో గుడివాడలో జరుగవలసిన ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫెస్ట్ అసోసియేషన్ 28వ వార్షిక మహాసభలను వాయిదా వేసినట్లు ఆహ్వానసంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శ్రీ అట్లూరి వెంకటేశ్వరరావు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఎప్పుడు జరిగేది త్వరలోనే తెలియచేయ బడుతుందని వారు తెలియజేశారు.

పొదిలి సమీపంలో దిగిన పేరాచూట్

పొదిలి, డిసెంబరు 5

భారత ప్రభుత్వ పెట్రోలాజికల్ డిపార్టుమెంటుకు సంబంధించిన రేడియో సోండే ఒక అట్టపెట్టెలో అమర్చబడి మరో చిన్న యంత్రం బ్యాటరీతో సహా ఒక పేరాచూట్ నవంబరు 28న పొదిలికి సమీపంలో దిగింది.

పొదిలి తహశీల్దారు శ్రీ టి. మూర్తి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు వెంటనే ఆ స్థలానికివెళ్ళి ఆ పరికరాలను స్వాధీనం చేసుకొని స్టేషన్‌లో వుంచి కేంద్ర వాతావరణ పరిశోధన శాఖకు తెలిపారు.

రు.10,000-00 ఎలువగల బహుమతులు గెలవండి! ఎంట్రీఫీజు: 5 రూపాయలు కొరకు 54 గళ సమూనా

6	4	18	9
16	11	12	15
13	14	17	10
19	8	7	20

మొదటి బహుమతి : 1 మోటారు సైకిల్ లేక రు. 3,500-00 నగదు, 2 వ బహుమతి : (1) పెద్ద రిఫ్రిజిరేటర్ లేక రేడియోగ్రాం. 3 వ కన్సోలేషన్ బహుమతి : 340 లేక ఎక్కువ రు. 270/ విలువగల 3 బ్యాండ్ నేషనల్ హెచ్. పి. ట్రాన్సిస్టర్లు సగం బిలకే. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది. సమాధానాలు పంపేటప్పుడు మీరేం కోయాలో సమూనాలో లుచ్చిన ప్రకారంగా సాదా కాగితంపై 16 పాళీ చదరపు గళ్ళనుగీసి 7 (ఏడు) నుండి 22 (ఇరువది రెండు) వరకుగల అంకెలను ఒక అంకె బహుమతి మీద ఉపయోగించి నిలువుగా అడ్డంగా మూరాగా ఎలుకూడిన మొత్తం 68 (ఏబదినెనిమిది) వచ్చులాగున పూరించాలి. గెలుపొందినవారికి పోస్టేజి, స్టాకింగ్ బార్జీలు తెల్పంలో ప్రింటెంగా తెలుపబడును ఎంట్రీలు ఇంగ్లీషు లేక హిందీలో ఎంపాలి ఒకసారి ఎంట్రీనే ఎంపాలి. మొదటిసారిగా మాకు చేరిన ఎంట్రీకి రిజిస్టర్డ్ ప్రత్యేక బహుమతిగా యివ్వబడును. చివరి ముగింపు తేది 17—12—76.
SANGAM ENTERPRISES (VA)
Bc/630, Multani Dhanda, New Delhi – 110055.

విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక తగ్గింపురేట్లు!
నేటినుండి ప్రతిరోజూ 3 ఆటలు
మ॥ 3-00, సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు
నేషనల్ సర్కస్
(ఫోన్ : 74276)
విజయవాడ పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్‌లో
ఆదివారములు మినహా నేటినుండి రోజూ మధ్యాహ్నం 3 గం॥ మ్యాటినీ ప్రదర్శనకు మాత్రం వారివారి చేతర్లలో జట్లజట్లుగా ధృవపత్రములతోవచ్చు విద్యార్థినీ, విద్యార్థులకు 2 వ తరగతి టిక్కెట్టు రు. 3/-కు బదులు రు. 1-50కు. గ్యాలరీ టిక్కెట్టు రు. 1-50కు బదులు రు. 0-75 పైసలకు లభించును.
ఎంతమందికి టిక్కెట్లు కావలెనో ముందుగా ఏర్పాటుచేసుకుని పూర్తి వినోదాన్ని పొందండి
మామూలు రేట్లు :
డ్రెస్ సర్కిల్ రు. 5/-, 1 వ తరగతి రు. 4, 2 వ తరగతి రు. 3, గ్యాలరీ రు. 1-50
సర్కస్‌వద్ద రోజూ ఉ॥ 9 నుండి మ॥ 12 గం॥వరకూ మొదటి రెండు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ కలదు.
SUVARNA

K బాలచందర్ మధురస్వప్నం
అతి త్వరలో!

జయశ్రీ చిత్ర తొలికానుక
శృంగార లీల
నిర్మాత ఎం.ఎస్. నారాయణరావు
తండ్రి త్రివిధ భారతి సైలం ఎస్. యస్. ఎమ్ (బంధువులు)
నీడెడ్ రవికృష్ణా ఫిలింస్ (గుంటూరు)
Soundarya

సాంప్రదాయం అధునాతనంగా రూపొందే చోటు!
అనాదిగా భారతదేశానికి ప్రపంచ విఖ్యాతిని తెస్తున్న కర్ణాటక, హిందుస్థానీ పద్ధతులలో సంగీత శాస్త్ర ధ్వనులు, పదాలు, ఒకే రకమైనవి ఎన్నో తనిపిస్తాయి. లిపిబద్ధం కాకపోయినా, తరతరాలుగా కేవలం వాక్కు—శ్రవణ పూర్వకంగా ఈ సంగీత రసవాహిని ప్రవహిస్తూ వచ్చింది.
అలాగే, మా దావణగేరే మిల్సులో తయారు చేయబడుతున్న గుడ్డల శ్రేష్ఠత తరతరాలుగా అందరి మనస్సులనీ ఆకట్టుకొంటున్నది. ఆదిగా నస్తున్న నూలు బట్టలు, ఉత్కృష్టమైన పలురకాల వస్త్రములే కాకుండా, ఇపుడు దావణగేరే అధునాతనమైన 'పెరీన్' మిశ్రిత వస్త్రములు కూడ మీ కొరకు తయారు చేస్తోంది. దావణగేరే వస్త్రముల నాణ్యత మీరు పెట్టే డబ్బుకి మించిన విలువ నిస్తుంది.

Reema రేమా—2 × 2 ఫుల్ వాయిల్ డిజైన్
Merlin పెర్లిన్—ప్రింటెడ్ వాష్-ఎన్-వేర్ క్వాలిటీ
MISSONS BEAUTY మైసూర్ బ్యూటీ—డైడ్ వాష్-ఎన్-వేర్ క్వాలిటీ
మగవారి ప్రియమైన ఆనందాన్ని సూచించే స్వరం
దావణగేరే
అందమైన నాణ్యతకు మరో పేరు
ది దావణగేరే కాటన్ మిల్స్ లిమిటెడ్, దావణగేరే, కర్నాటక.
THOMAS/DCM/376/ Tel

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : సి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 1138/57